ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

గురువారం 24, ఆగస్టు 2023 16 పేజీలు


## ఇస్రో సక్సెస్‌తో అంబరాన్నంటిన సంబురాలు






వివరాలు లోపలి పేజీల్లో...

## రుణ మాఫీ మార్గదర్శకాల్లో..

-మల్ల గుల్లాలు పడుతున్న అధికారులు
-తిరిగి వెళుతున్న రుణమాఫీ నిధులు
-అయోమయానికి గురవుతున్న అన్నదాతలు

# స్పష్టత కరువు



ప్రభాతవార్త, ఖమ్మం : దేవుడు వరమిచ్చినా పూజారి కరుణించని చందంగా రుణమాఫీ ప్రక్రియ సాగుతుంది. ఇటీవల ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రుణమాఫీ పథకంలో స్పష్టమైన మార్గదర్శకాలు లేకపోవడంతో బ్యాంకర్లు తీవ్ర అయోమయం గురవుతున్నారు. గత 15 రోజులుగా వ్యవసాయ రైతాంగం తీసుకున్న రుణమాఫీ నిధులను బ్యాంకు ఖాతాలో జమ చేసే ప్రక్రియకు ప్రభుత్వం పచ్చ జెండా ఊపింది. గత నాలుగేళ్లుగా రుణమాఫీ నిధుల కోసం నిరీక్షణ చేసిన అన్నదాతల ఆశలు ఎట్టకేలకు ప్రభుత్వ నిర్ణయంతో చిగురించినట్లు అయింది. ఆశయం ఎంతో మంచిది అయినప్పటికీ అధికారుల ఆలసత్వంతో రుణమాఫీ పథకం అమలు చేయడంలో జారీ చేయాల్సిన మార్గదర్శకంలో స్పష్టత లేకపోవడంతో అటు బ్యాంకర్లు, ఇటు సంబంధిత అధికారులు త్రీవ గందరగోళం గురి కావడంమే కాకుండా రైతులను అడిగే సందేహాలకు నివృత్తి చేయాల్సిన లీడ్ బ్యాంకు అధికారులు సైతం తమ వద్ద స్పష్టత లేదని చేతులెత్తేస్తున్నారు.

2 లో..



మంత్రిని కలిసి పుష్పగుచ్ఛం అందజేస్తున్న న్యాయవాదులు

2 లో..

## న్యాయవాదులకు అండగా..

# కేసీఆర్

-కొట్లాడి సాధించుకున్న తెలంగాణను మళ్ళీ మనమే గెలిపించుకోవాలి
-దేశంలో ఎక్కడా లేని విధంగా న్యాయవాదులకు ప్రభుత్వ హెల్త్ కార్డ్స్
-మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త: దేశంలో ఎక్కడ లేని విధంగా న్యాయవాదుల సంక్షేమ నిధిని ఏర్పాటు చేసి ముఖ్యమంత్రి కేసీఆర్ వారికి అండగా నిలిచారని రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బార్ కౌన్సిల్ ఆఫ్ తెలంగాణకు అడ్వకేట్ ఫండ్ రూ.100కోట్లతో న్యాయవాదులకు కేటాయించిన నిధులతో వారి కుటుంబాన్ని ఆదుకోవాలనే ఆకాంక్షతో

2వ పేజీలో...



## ఎన్నికలు నిర్వహణకు అధికారులు సమగ్ర అవగాహనతో

# సన్నద్ధంగా ఉండాలి

- జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల

కొత్తగూడెం, ఆగస్టు 23 - ప్రభాతవార్త: ఎన్నికలు నిర్వహణకు అధికారులు సమగ్ర అవగాహనతో సన్నద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల అన్నారు. బుధవారం ఐడీవోసీ సమావేశ మందిరంలో ఎన్నికల ప్రక్రియపై రిటర్నింగ్ అధికారులు, సెక్టార్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. నియోజకవర్గాల వారీగా సెక్టార్ అధికారులను నియమించినట్లు చెపానపరు. ఎన్నికల విధులు చాలా ప్రధానమైందని, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా నిష్పపాతంగా బాధ్యతా యుతంగా



2వ పేజీలో...

## కేసీఆర్ విశ్వాస ఘాతకుడు

సత్తుపల్లి,ఆగస్టు 23, ప్రభాతవార్త: గులాబీ నేత , ముఖ్యమంత్రి కేసీఆర్ సోమవారం ప్రకటించిన అభ్యర్థుల తొలి జాబితాలో మాజీ మంత్రి తుమ్మల నాగ్వేరరావుకు సీటు కేటాయించకపోవడంతో ఆయన వర్గీయులు అస్మతి బావుటా ఎగరవేశారు.

అవసరానికి వాడుకునే అవకాశవాది
తుమ్మల అభిమానుల దెబ్బ చూపిస్తాం



## ప్రాధాన్య పనులపై ప్రత్యేక దృష్టి పెట్టండి

ప్రభుత్వ పథకాల అమలుపై చర్యలు తీసుకోండి
అధికారుల సమీక్ష సమావేశంలో కలెక్టర్ గౌతమ్

మాట్లాడుతున్న కలెక్టర్ విపి గౌతమ్



9వ పేజీలో...

# మార్గదర్శకాల్లో స్పష్టత కరువు

**(మొదటి పేజీ తరువాయి..)**

వాస్తవంగా ఈనెల 3న రాష్ట్ర ముఖ్యమంత్రి రుణమాఫీ నిధులను విడుదల చేస్తున్నట్లు స్పష్టత ఇచ్చారు. అందుకు సంబంధించిన ఆర్థిక శాఖ సైతం నిధులు విడుదల చేసే ప్రక్రియకు పచ్చ జెండా ఊపింది. పంట రుణాలు పొంది డిసెంబర్ 11, 2018లోపు తిరిగి బ్యాంకులకు చెల్లించని రూ.1లక్ష రుణాలను మాఫీ చేయడం జరుగుతుందని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రభుత్వం ప్రకటించిన పంట రుణాలను నాలుగు దఫాలుగా రతుల ఖాతాలో జమ చేయడం జరుగుతుందని, అందుకు సంబంధించిన మార్గదర్శకాలను జారీ చేసింది. తొలుత రూ.25వేల లోపు, రెండో దఫా రూ.25 వేల నుంచి రూ.50 వేల లోపు, మూడో దఫా రూ.50 వేల నుంచి రూ.75 వేల లోపు, నాలుగో దఫా రూ.75 వేల నుంచి రూ.1లక్ష లోపు రైతులందరి పంట రుణాలను మాఫీ చేయడం జరుగుతుందని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినప్పటికీ కరోనా వైరస్ పంజా విసిరిన తరుణంలో రాష్ట్ర ఆర్థిక ఖజానా పరిస్థితి ఆశించిన స్థాయిలో లేకపోవడంతో రుణమాఫీ ప్రక్రియకు కొంత ఆలస్యం జరిగిందని ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నప్పటికీ ఇటీవల రుణ మాఫీ నిధుల ప్రక్రియకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో వ్యవసాయ రైతాంగం కొండంత ఆనందంలో మునిగితేలారు. దీనికి తోడు రైతుబంధు తరహాలో రుణమాఫీ నిధులను రైతుల ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందని సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించినప్పటికీ క్షేత్రస్థాయిలో మాత్రం అందుకు భిన్నంగా బ్యాంకర్లు రైతుల ఖాతాల్లో నిధులు జమ చేస్తుండడంతో తీవ్ర గందరగోళానికి దారితీస్తుంది. వాస్తవంగా ప్రభుత్వం తొలి విడత మాఫీ చేసిన రూ.25 వేల లోపు రుణాలు పొందిన అనేక మంది రైతుల నిధులు అందక నాలుగేళ్లుగా నిరీక్షణ చేసిన నేటికి ప్రభుత్వం మాఫీ చేసిన రూ.99,999లు రుణాల జాబితాల్లో కూడా పేర్లు గల్లంతు కావడంతో లబోదిబోమంటున్నారు. దీనికంతటికి ప్రధాన కారణం పంట రుణాలు తీసుకొని వాయిదాల ప్రకారం తిరిగి చెల్లించి క్రెడిట్ లిమిట్ మేరకు రుణాల పెంచుకున్న తరుణంలో కొన్ని బ్యాంకులు కొత్త క్రాప్‌లోను ఖాతాలను తెరవడం ప్రారంభించారు. ఇది ఇలా ఉండగా 2018 డిసెంబర్ 11లోపు పంట రుణాలు పొంది తిరిగి చెల్లించని 1 లక్ష లోపు రుణాలు పొందిన రైతుల వివరాలను పాత అప్పు ఖాత వివరాలతో వ్యవసాయ శాఖ అధికారులకు ఇవ్వడంతోపాటు ఏవో పోర్టల్‌లో బ్యాంకర్లు పొందురపరిచారు. ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీ నిధులను జమ చేసే సందర్భంలో సదర్ ఖాతాల్లో క్లోజ్ చేసి ఉండడంతో సంబంధిత రైతులకు రుణమాఫీ నిధులు ఫలానా లోన్ అకౌంట్‌కు జమ చేయడం జరిగిందని, మొబైల్ నెంబర్లకు సంక్షిప్త సమాచారం ప్రభుత్వం నుంచి వెళ్లినప్పటికీ బాధిత రైతుల ఖాతాల్లో జమ నోచుకోకపోవడంతో బ్యాంకర్ల నిలదీస్తే సరైన సమాధానం చెప్పలేక నీళ్ల నములుతున్నారు. ఇది ఏమిటని మరి కొంతమంది రైతులు బ్యాంకులు నిలదీస్తే మత దగ్గర ఎటువంటి సమాచారం లేదని దాటవేత ధోరణి అవలంబిస్తున్నారు తప్ప బాధిత రైతులకు సరైన సమాధానం చెప్పే నాధుడే కరువయ్యారని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ వరాలు ఒకవైపు రూ.99 వేల 999లోపు పంట రుణాలు కలిగిన నిధులను పూర్తిగా రైతుల ఖాతాలో జమ చేసినట్లు పేర్కొంటున్న క్షేత్రస్థాయిలో మాత్రం అందుకు పూర్తి భిన్నంగా జరుగుతుండడంతో అనేక మంది రైతులు నెత్తినోరు బాదుకుంటున్నారు. కాగా ఒక లక్ష ఆపై పంటలు పొందిన రైతులు మూడ వంతు ఉంటే ప్రస్తుతం రుణమాఫీ నిధులు జమవుతున్న వారు ఒక వంతు వారు మాత్రమే ఉన్నట్లు తెలుస్తుంది. దీనికి తోడు ప్రభుత్వం అనేక పర్యాయాలు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు డిసెంబర్ 11,2018 లోపు ఒక లక్ష లోపు పంట రుణాలను మాఫీ చేయడం జరుగుతుందని, వాయిదాల ప్రకారం తిరిగి పంట రుణాలు చెల్లించని వారు కూడా అర్హులేనని, ఏదైనా ఒక సందర్భంలో పంట రుణాలను తిరిగి చెల్లించి పూర్తిగా ఖాతాలను క్లోజ్ చేసినప్పటికీ మాఫీ నిధులను సదర్ రైతు ఖాతాల్లో తిరిగి జమ చేయడం జరుగుతుందని స్పష్టంగా పేర్కొన్నప్పటికీ ఆచరణలు బకాయిలను క్లోజ్ చేసినప్పటికీ ఏ ఒక్క రైతుకు మాఫీ నిధులు జమచేసిన దాఖలాలు కనిపిచడం లేదని సర్వత్ర విమర్శలు వెలువెత్తుతున్నాయి. ప్రస్తుతం ప్రభుత్వం ప్రకటించిన రూ.99,999లోపు పంట రుణాలను పొందిన రైతులకు రూ.1లక్ష వరకు పంట రుణం పొందిన రైతులకు వ్యత్యాసం కేవలం ఒక రూపాయి తేడాతోనే ఉండడంతో అనేక మంది రైతులకు లక్ష రూపాయలు పొందిన పంట రుణాలు మాఫీ పొందలేకపోతున్నారు. ప్రస్తుతం ప్రభుత్వం మాఫీ చేసిన రుణమాఫీ పథకంలో స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేయకుండా సంబంధిత అధికారులకు కనీసం అవగాహన లేకుండా రైతుల ఖాతాల్లో నగదులను జమ చేస్తాడని పట్ల క్షేత్రస్థాయిలో తీవ్ర గందరగోళ పరిస్థితులు చోటుచేసుకుంటున్నాయి. ప్రధానంగా 1లక్ష లోపు పంట రుణాలమాఫీని, ఏ పారదర్శకతతో అమలు చేస్తున్నారో, వాటి ప్రమాణాలు బ్యాకర్లకు తక్షణమే జారీచేసి వాయిదా మీరకుండా నిజాయితీగా బ్యాంకులో తీసుకున్న రుణాలను చెల్లించిన దర్శకాలు జారీ చేయకుండా సంబంధిత అధికారులకు కనీసం అవగాహన లేకుండా రైతుల ఖాతాల్లో నగదులను జమ చేస్తాడని పట్ల క్షేత్రస్థాయిలో తీవ్ర గందరగోళ పరిస్థితులు చోటుచేసుకుంటున్నాయి. ప్రధానంగా 1లక్ష లోపు పంట రుణాలమాఫీని, ఏ పారదర్శకతతో అమలు చేస్తున్నారో, వాటి ప్రమాణాలు బ్యాకర్లకు తక్షణమే జారీచేసి వాయిదా మీరకుండా నిజాయితీగా బ్యాంకులో తీసుకున్న రుణాలను చెల్లించిన రైతులకు సకాలంలో రుణమాఫీ నిధులను జమ చేస్తే భవిశ్యత్తులో బ్యాంకులపై ఎటువంటి ప్రభావం చూపదు. ఇప్పటికైనా క్షేత్రస్థాయిలో చోటు చేసుకుంటున్నా గందరగోల పరిస్థితులపై లీడ్ బ్యాంకు అధికారులకు స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేసి ప్రభుత్వ ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న రుణమాఫీ నిధులు సజావుగా రైతుల ఖాతాల్లో ఎల జమ చేయిస్తారో వేచి చూడాల్సిందే..

# కేసీఆర్ విశ్వాస ఘాతకుడు

**(మొదటి పేజీ తరువాయి..)**

సత్తుపల్లి నియోజకవర్గంలో అధికార బీఆర్ఎస్ పార్టీలో నిమురు కప్పిన నిప్పులా తుమ్మల అనుచరులు బుధవారం నియోజకవర్గ కేంద్రమైన సత్తుపల్లి లక్ష్మీ ప్రసన్నహాలులో అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేసుకున్నారు. సత్తుపల్లి నియోజకవర్గంలోని తల్లాడ, కల్లూరు, పెనుబల్లి, వేంసూరు, సత్తుపల్లి మండలాలకు చెందినటువంటి తుమ్మల నాగేశ్వరావు అనుచరులు పెద్ద ఎత్తున హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరావును అవసరానికి వాడకొని వదిలేసిన విశ్వాస ఘాతకుడని ఆయన పార్టీలో ఇక కొనసాగడం అవసరంలేదని తుమ్మల నాగేశ్వరావు అభిమానులు దెబ్బ అంటే ఏమిటో రేపు జరగబోయే ఎన్నికలలో చూపిస్తామని హెచ్చరించారు. నియోజకవర్గ కేంద్రమైన సత్తుపల్లిలో లక్ష్మీ ప్రసన్న పంక్షన్ హాలులో తుమ్మల అభిమాని, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చల్లగుళ్ల నర్సింహారావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈ సమావేశానికి నియోజకవర్గ పరిధిలోని తుమ్మల నాగేశ్వరావు అనుచరులు, నాయకులు అభిమానులు పెద్ద ఎత్తున హాజరై ఈ సమావేశంలో పలువురు నాయకులు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ త్వరలో జరగనున్న అనుచరుల యొక్క అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఎన్నికలలో సీట్లు కేటాయించిన జాబితాలో పాలేరు నియోజకవర్గం నుండి మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరావుకు టికెట్టు ఇస్తారని ఎదురు చూస్తూ వచ్చామని, అయినా జాబితాలో సీటు కేటాయించక పోవడంతో తుమ్మల అభిమానులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. నాడు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బీఆర్ఎస్‌పార్టీ ఉనికి లేనటువంటి జిల్లాలో సైతం తుమ్మల నాగేశ్వరావు బీఆర్ఎస్ అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారని, ఆనాడు టీఆర్ఎస్ జండా పట్టుకోవడానికి కూడా ముందుకు రావడానికి భయపడేవారని నేడు పార్టీ బలోపేతం చేసిన వ్యక్తులలో తుమ్మల నాగేశ్వరరావు అగ్ర గన్యుడని అలాంటి వ్యక్తికి సీఎం కేసీఆర్ సీటు ఇవ్వకుండా నమ్మిన వ్యక్తిని మోసం చేశాడని, కేసీఆర్ వాడుకొని వదిలేసే విశ్వాస ఘాతకుడు ఇలాంటి మోసగాడి పార్టీలో మనం కొనసాగలేమని ఈ పార్టీకి భవిష్యత్‌లో గుడ్ బై చెప్పడమే మంచిదని సమావేశంలో తీర్మాణం చేశారు. ప్రజల సక్షేమం కోసం మరియు బీఆర్ఎస్ పార్టీ అ భివృద్ధి కోసం శక్తి వంచన లేకుండా పని చేసిన వ్యక్తి తుమ్మల అని, ఆయన మంత్రిగా ఉన్న సమయంలో పాలేరు నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి ఇప్పటికీ ప్రజలు పలు తండా వాసులు, పల్లెల వాసులు చెప్పుకుంటున్నారని, అలాంటి వ్యక్తిని సీఎం కేసీఆర్ గుర్తించక పోవడం శోచనీయమని పలువురు వ్యాఖ్యానించారు. మీమంతా తుమ్మల వెంటే ఉంటామని, భవిష్యత్‌లో తుమ్మల ఏ నిర్ణయం తీసుకుంటే ఆ నిర్ణయానికి మేము కట్టుబడి ఉంటామని, ఆయన వెంటే మా ప్రయాణం కొనసాగుతుందని పలువురు పేర్కొన్నారు. ఈ సమావేశంలో నియోజకవర్గ పరిధిలోని వేంసూరు మాజీ ఎంపీపీ రాసూరి గంగ రాజు, వేంసూరు సర్పంచ్ ఫైజుద్దీన్, వెల్లి జగన్మోహన్‌నావు, సత్తుపల్లి మాజీ ఎంపిపి జాస్తి అప్పారావు, ఎంపీటీసీ ఈసంపల్లి వెంకటేశ్వర్‌రావు, బీఆర్ఎస్ నాయకులు కూసంపూడి నర్సింహారావు, కొత్తూరు ప్రభాకర్‌రావు, వెలిశాల చెన్నాచారి, పెనుబల్లి నుండి మాజీ ఎంపీపీ చీకటి రామారావు,సొసైటి చైర్మన్ చింత నిప్పు సత్యం, స్వాముూరాజు, సీతారామారావు, తల్లాడ నుండి దివిశాల నర్సింహారావు, జక్కంపూడి కృష్ణమూర్తి, మాజీ సర్పంచ్ గద్దం అంజి రెడ్డి, కల్లూరు నుండి పోట్రు సత్యంతో పాటు నియోజకవర్గంలోని ఐదు మండలాల నుండి తుమ్మల అనుచరులు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరైనారు.

# న్యాయ వాదులకు అండగా కేసీఆర్

**(మొదటి పేజీ తరువాయి..)**

హెల్త్ కార్డ్సును మంజూరు చేయడం జరిగిందని మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ పేర్కొన్నారు. కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో అన్ని వర్గాల వారికి సమన్యాయం చేసే బాధ్యత కేసీఆర్ తీసుకున్నారని, ఉద్యమంలో ప్రత్యక్షంగా పాల్గొని పోరాడిన న్యాయవాదులను ఆదుకునేందుకు ప్రత్యేక కార్యాచరణ చేశారని పేర్కొన్నారు. ఖమ్మం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూ.2లక్షలతో భార్య, భర్త ఇద్దరికి కలిపి రూ.2లక్షల వరకు అన్ని గుర్తింపు హాస్పిటల్స్ నందు క్యాష్ లెస్ వైద్య చికిత్సలు పొందే అవకాశం కల్పించడం జరిగిందని మంత్రి పేర్కొన్నారు. ఖమ్మం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 300 మందికి కేటాయించిన హెల్త్ కార్డ్సును అడ్వకేట్స్‌కు పంపిణీ చేశారు. మళ్ళీ తెలంగాణ ప్రభుత్వాన్ని గెలిపించుకోవడం ద్వారా మన అందరికీ న్యాయం జరుగుతుందని అన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బీఆర్ఎస్ పార్టీని ఘన విజయంతో ఐక్యంగా పోరాడి గెలిపించుకునే హ్యాట్రిక్ కొట్టాలని పిలుపునిచ్చారు. పొట్ల శ్రీకాంత్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఖమ్మం బార్ అసోసియేషన్ అధ్యక్షులు దిరిశాల కృష్ణారావు, బిచ్చాల తిరుమలరావు, బెల్లం ప్రతాప్, కొత్త వెంకటేశ్వర్‌రావు, మేకల సుగుణరావు, మామిడి హనుమంతరావు, గుప్త, ప్రవీణ్, పసుపులేటి శ్రీనివాస్, సింగం జనార్దన్, ఎక్కిరాల రాంబాబు పాల్గొన్నారు.

# ఎన్నికలు నిర్వహణకు అధికారులు సమగ్ర అవగాహనతో సన్నద్ధంగా ఉండాలి

**(మొదటి పేజీ తరువాయి..)**

విధులు నిర్వహించాల్సి ఉంటుందని, కాబట్టి సమగ్రమైన అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఈ నెల 26, 27 తేదీలు, వచ్చేనెల 2,3 తేదీల్లోని శని, ఆదివారాల్లో పోలింగ్ కేంద్రాల్లో నిర్వహించే స్పెషల్ క్యాంపెయిన్ రోజుల్లో బూత్‌స్థాయి అధికారులు అందుబాటులో ఉండాలని అన్నారు. ఎన్నికల ప్రక్రియ ముగిసేంత వరకు ప్రతీ 15 రోజులకొకసారి ఏర్పాట్లుపై సమావేశం నిర్వహిస్తామని, ఎక్కడైనా సమస్యలు ఉంటే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. అదనపు కలెక్టర్ రాంబాబు, ఆర్డీవోలు శిరీష, మంగీలాల్, ఎస్టీపీ కాశయ్య తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రూ.500లకే గ్యాస్ సిలిండర్

- ఎన్నికల వేళ డబ్బుతో వచ్చే వారి మాయమాటలు నమ్మకండి
- తెలంగాణలో రాబోయేది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమే
- అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉంటాం
- కాంగ్రెస్ ప్రజా చైతన్య భారీ సదస్సులో రేణుకా చౌదరి



**కొత్తగూడెం, ఆగస్టు 23 – ప్రభాతవార్త:**

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే వంటగ్యాస్ సిలిండర్‌ను రూ.500కే ఇస్తామని, ఎన్నికల వేళ ఓట్ల కోసం డబ్బులు చేతిలో పెట్టి మోసం చేస్తారని, వారి మాయమాటలు నమ్మకవద్దని కేంద్ర మాజీ మంత్రి రేణుకా చౌదరి అన్నారు. జిల్లా కేంద్రమైన కొత్తగూడెం క్లబ్‌లో టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ప్రజాచైతన్య భారీ సభకు ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమెకు భారీ గజమాలతో ఘన స్వాగతం పలికారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల నడుమ ర్యాలీగా రైల్వే స్టేషన్ నుంచి కొత్తగూడెం క్లబ్ వరకు నిర్వహించారు. బస్టాండ్ సెంటర్ నుంచి అమరవీరుల స్థూపం వరకు నివాళులర్పించారు. కొత్తగూడెం గడ్డ కాంగ్రెస్ అడ్డ అని... కాంగ్రెస్ గెలుపు ఎవరు ఆపలేరని చెప్పారు. అన్నం పెట్టే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, అనేక మంది నిరుపేదలకు ఇంటి స్థలాలు, పక్కా గృహాలను ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. అన్నం పెట్టే తల్లిని మోసం చేసిన కేసీఆర్‌ది బీఆర్ఎస్ పార్టీ అని, ఒక కుటుంబం ఆత్మహత్యకు కారకుడైన వారికి బీఆర్ఎస్ అసెంబ్లీ టిక్కెట్ ఇవ్వడం దారుణమని పేర్కొన్నారు. పోయిన సారీ కొత్తగూడెం నుంచి ఓ దుష్టున్ని గెలిపించామని, ఈసారి అలాంటి పొరపాటు చేయకండని ప్రజలను కోరారు. తెలంగాణలో రాబోయేది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమేనని, సామాన్యుడికి అందుబాటులో ఉండేది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. హస్తం గుర్తే అన్నదాతలకు, అన్ని వర్గాలకు అండగా ఉంటుందని, ఈ కొత్తగూడెం నియోజకవర్గంలో బీసీకే టిక్కెట్ ఇవేనచేలా కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి సిఫార్సు చేస్తామన్నారు. హస్తం గుర్తుకే ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ టిక్కెట్ ఇచ్చిన అభ్యర్థులనే గెలిపించాలని, మహిళలకళ్లల్లో పొగ చూసి ఇంటింటికి గ్యాస్ ఇచ్చానని గొప్పలు చెప్పుకునే ప్రధాని మోడీ భారీగా వంటగ్యాస్ ధరలను పెంచి ఈరోజు మహిళల కళ్లంట నీరు కారుతుంటే పట్టించుకోవట్లేదని అన్నారు. అందరూ కూడా కష్టపడి పనిచేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించి సోనియమ్మకు బహుమతిగా ఇవ్వాలని మన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని అన్నారు.

ఇళ్లు లేని పేదలకు రూ.5 లక్షలు ఇస్తుందని, భూమి, ఇంటి స్థలం లేని వారికి స్థలం ఇస్తామని, రైతులందరికీ అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందని, రైతు పండించిన ప్రతీ గింజకు గిట్టు బాటు ధర ఇస్తామని, అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని, ఇక్కడ ఎవరు ఎన్ని కుట్రలు చేసినా కాంగ్రెస్ గెలుపును ఆపలేరని అన్నారు.

# ఆశా వర్కర్లకు రూ.18వేల ఫిక్స్‌డ్ వేతనం అమలు చేయాలి

**- కలెక్టరేట్ భారీ ధర్నా**



*నల్లగొండటౌన్ ఆగస్ట్ 23 ప్రభాతవార్త*

రాష్ట్రంలో కరోనాలాంటి విపత్కర పరిస్థితుల్లో పని చేసిన ఆశా వర్కర్ల పట్ల రాష్ట్ర ప్రభుత్వ ం తీవ్ర వివక్ష ప్రదర్శిస్తూ పనిని బట్టి పారితోషికం ఇస్తున్నారని, అట్ల పనిని బట్టి వేతనం తీసుకోవలసి వస్తే మం త్రివర్గంలో ఉన్న వారందరికంటే ఎక్కువ వేతనాలు ఆశా వర్కర్లకు ఇవ్వాలని సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చినపాక లక్ష్మి న్రారాయణ, తుమ్మల వీరారెడ్డిలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ ఆశావర్కర్ల యూనియన్ రాష్ట్ర కమిటి పిలుపు మేరకు బుధవారం నల్ల్గొండ కలెక్టరేట్ ముందు భారీ ధర్నా నిర్వహించి జాయింట్ కలెక్టర్‌కు వినతిపత్రంఅందజేశారు. అనంతరం డిఎంహెచ్‌వో ఆఫీస్ వరకు భారీ ప్రదర్శనగా వచ్చి డిఎంహెచ్‌వో కొండల్‌రావుకు వినతిపత్రం ఇచ్చారు. ప్రదర్శన అనంతరం ఆశా వర్కర్లు, యూనియన్ జిల్లా అధ్యక్షురాలు డి.మహేశ్వరి అధ్యక్షతన జరిగిన సభలో మాట్లాడుతూ ఉదయం 7గంటల మొదలు రాత్రి 7 వరకు గ్రామాల్లో, పిహెచ్‌సిలలో ప్రజల ఆరోగ్యాల పట్ల బాధ్యతగా ఆశ వర్కర్లు పని చేస్తున్నారన్నారు. పారితోషికం లేని అదనపు పనులు ఆశా వర్కర్లతో చేయించవద్దని లెప్రసీ సర్వేలో వస్తున్న ఇబ్బందులను పరిష్కరించడానికి ఒక వాలంటీర్‌ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. 2021 జూలై నుండి డిసెంబర్ వరకు ఆరు నెలల పిఆర్‌సి ఏరియర్స్‌ను వెంటనే చెల్లించాలని,కేంద్రం చెల్లించిన కరోనా రిస్ క్ అలవెన్స్ నెలకు రూ.1000 చొప్పున 16నెలల బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రమాద బీమా, పిఎఫ్, ఈఎస్‌ఐ సౌకర్యం అమలు చేయాలని, రిటైరె మెంట్ బెనిఫిట్ రూ.10 లక్షలు ఇవ్వాలని, లేని ఎడల రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి తవిటి వెంకటమ్మ, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు నాంపల్లి చంద్రమౌళి, సిఐటియు జిల్లా నాయకులు పెంజర్ల సైదులు, పోలె సత్యనారాయణ, భైరం దయానంద్, ఆశయూనియన్ నాయకులు ఎస్.జయమ్మ, సిహెచ్.ధనలక్ష్మి, డి.ఇందిర, డి.కళావతి, బి.మణమ్మ, టి.పార్వతమ్మ, జ్యోతి, జె.వసంత, బి.స్వర్ణ, విఘ్నేశ్వరి, బి.నవనీత, సైదమ్మ, మంజుల, విజయ, రమాదేవి, సుజాత, పద్మ, నాగమణి, ప్రేమలత, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పిఇటి మృతితో అలుముకున్న విషాదఛాయలు

*నడిగూడెం, ఆగస్టు 23 ప్రభాతవార్త*

మండలంలోని సిరిపురం ఉన్నత పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న బైరోజు వెంకటాచారి(58) ఖమ్మం జిల్లా కూసుమంచి మ ండలం నాయికన్‌గూడెం సమీపంలో హత్యకు గురైనట్లుగా గుర్తించారు. గుర్తు తెలియని వ్యక్తులు ఈ దురాఘతానికి పాల్పడినట్లు తెలుస్తుంది. నిత్యం వెంకటాచారి నాయికన్‌గూడెం నుండి మండలంలోని సిరిపురంకు విధుల నిర్వహణ నిమిత్త ం వచ్చి వెళ్తుంటాడు. ఈ నేపథ్యంలో బుధవారం పాఠశాలకు బైక్‌పై వస్తుండగా ఉదయం సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు హత్య చేసినట్లు చెబుతున్నారు. జరిగిన సంఘటన దావానలంలా వ్యాపించడంతో ఉపాధ్యాయ లోకం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. జరిగిన సంఘటనతో విషాదఛాయలు కున్నాయి. వెంటనే ఉపాధ్యాయులు సంఘటనా స్థలానికి చేరుకుని జరిగిన సంఘటనపై ఆరా తీశారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు గ్రామస్తులు సంఘటనను చర్చించుకుని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పలువురు విద్యార్థులు, ఉపాధ్యాయులు కంటనీరు పెట్టుకున్నారు. వ్యాయామ ఉపాధ్యాయుడిని హత్య చేయడం అమానుష మంటున్నారు. అందుకు భాద్యులైన వారిని



కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నారు. నిత్యం పాఠశాలకు వచ్చి విద్యార్థులను లైన్‌లో నిలబెట్టి ప్రార్థన చేయించేందుకు విద్యార్థులు, ఉపాధ్యాయులను సమాయత్తం చేసే పిఇటి హత్యకు గురయ్యారనే వార్త పాఠశాలలో ఉన్న వారందరినీ షాక్‌కు గురి చేసింది. జరిగిన సంఘటన ఎవరూ నమ్మలేని పరిస్థితి. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. స్వగ్రామం సూర్యాపేట జిల్లా మోతె మండలం. ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం నాయికన్‌గూడెంలో కొంత కాలంగా నివాసం ఉంటున్నారు. ఈ సంఘటనకు కారణాలు తెలియరాలేదు. కూసుమంచి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఆయన మృతి పట్ల పలువురు ఉపాధ్యాయ సంఘాల నాయకులు సంతాపం తెలిపారు. జరిగిన సంఘటనను తీవ్రంగా ఖండించారు. ఎస్టీయు జిల్లా అధ్యక్షుడు బంధం వెంకటేశ్వర్లు, మండల ఎస్‌టియు అధ్యక్షుడు భద్రారెడ్డి, కార్యదర్శి వెంకటరెడ్డి వెంకటాచారి మృతి పట్ల సంతాపం తెలిపారు. అదే విధంగా రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి నాగేశ్వరరావు, మండల శాఖ అధ్యక్షుడు మోతీలాల్‌నాయక్, ప్రధాన కార్యదర్శి తొడేటి బాబు, మండల సీనియర్ యుటిఎఫ్ సభ్యులు వివిఎస్ చారి, వెంకటరెడ్డి, రామదాసు, మల్లయ్య, సత్యనారాయణ, అక్షపతి, రవీందర్, గోపయ్య, విద్యాకమిటీ ఛైర్మన్ మల్లె బోయిన మల్లేష్, వైస్ ఛైర్మన్ అన్నపూర్ణ, ఉపాధ్యాయులు వేణు, అశోక్, ఉమావతి, షాకీర్ అలీబేగ్, నర్సింహారావు తదితరులు సంతాపం తెలిపారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

# ఎమ్మెల్యే ఇల్లు ముట్టడికి బిజెపి నాయకుల యత్నం

**అడ్డుకుని అరెస్టు చేసిన పోలీసులు**

*నల్లగొండ అర్బన్, ఆగస్టు 23 ప్రభాతవార్త*

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేయాలని డిమాండ్ చేస్తూ బిజెపి నేతలు నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి ఇంటిని ముట్టడించేందుకు బుధవారం ప్రయత్నించారు. ఎమ్మెల్యే ఇంటి వైపు వెళ్తున్న బిజెపి నాయకులను పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యదర్శి మాదగోని శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ అర్హులైన దళితులకు దళిత బంధు, బిసిలకు బిసి బంధు అందజేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా అర్హులైన పేదలందరికీ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు, గృహలక్ష్మి పథకం మంజూరు చేయాలని, రేషన్ కార్డులను సైతం పంపిణీ చేయాలని, అర్హులైన నిరుద్యోగులకు నిరుద్యోగ భృతతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. అరెస్టు అయిన వారిలో జిల్లా అధ్యక్షుడు కంకణాల శ్రీధర్, కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు గోలి మధుసూదన్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వీరెల్లి చంద్రశేఖర్, కన్మంతరెడ్డి శ్రీదేవిరెడ్డి, నాగం వర్షిత్‌రెడ్డి, పోతేపాక సాంబయ్య, పులకరం భిక్షం, గుండా వినయ్‌కుమార్,



బొబ్బిలి శ్రీనివాసరెడ్డి, కంకణాల నాగిరెడ్డి, గుర్రం వెంకన్న, దాసరి సాయి, ఐతరాజు సిద్దు, కొండా భవాని ప్రసాద్, యాదగిరిచారి, బోగరి అనిల్, కనకయ్య, వంగూరి రాఖీ, ఆవుల మధు తదితరులు ఉన్నారు.

## నేరాలు-దారుణాలు

### మల్లెంపాటి మాతృమూర్తిని పరామర్శించిన హరిప్రియ



*కామేపల్లి, ఆగస్టు 23, ప్రభాతవార్త :*

ఇల్లందు శాసన సభ్యురాలు బానోత్ హరిప్రియ నాయక్ బుధవారం కామేపల్లి మండలానికి చెందిన బీఆర్‌ఎస్ పార్టీ మండల నాయకులు కోట మైసమ్మ, ఆలయ కమిటీ చైర్మన్ మల్లెంపాటి శ్రీనివాసరావు తల్లి అనారోగ్యంతో బ ఆధపడుతూ ఖమ్మం ఆరోగ్య హాస్పటల్‌లో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ హాస్పటల్కు వెళ్లి వారిని పరామర్శించి హాస్పటల్ వైద్యులతో మాట్లాడి వారికి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. ఎమ్మెల్యే వెంట ఇల్లందు మండల కో ఆప్షన్ గాజి ఉన్నారు.

### ఇల్లెందులో హరిప్రియ భారీ ర్యాలీ

*ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:*

ఇల్లెందు ఎమ్మెల్యేగా హరిప్రియకు టికెట్ కేటాయించడంతో బీఆర్ఎస్ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. ఇల్లెందు నియోజకవర్గంలోని బయ్యారం నుంచి ఇల్లెందుకు బారీగా ర్యాలీ నిర్వహించారు. ఇల్లెందు నియోజకవర్గంలో బీఆర్ఎస్‌కు తిరుగులేదంటూ భారీ ఎత్తున చేసిన ర్యాలీతో బీఆర్ఎస్ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది. బీఆర్ఎస్ పార్టీకి ఇల్లెందు నియోజకవర్గంలో తిరుగులేదంటూ సాగిన ర్యాలీలో ప్రజలు మద్దతు తెలుపుతూ స్వాగతం పలికారు. ఇల్లెందు నియోజకవర్గంలో భారసాకు తిరుగులేదంటూ ఎమ్మెల్యే హరిప్రియ ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఇల్లెందులో కొంత మంది కావాలని తనపై అసత్య ప్రచారం చేస్తున్నారని అన్నారు. నియోజక వర్గంలో తనకంటూ మంచి పేరుందని పురపాలకంలో తన చేసిన అభివృద్ధి తట్టుకోలేక అభియోగాలు మోపుతుండటం బాధాకరమన్నారు. ఇల్లెందు నియోజకవర్గంలో తనపై వస్తున్న ఆరోపణలకు ప్రజలే బుద్ధిచెబుతారని పేర్కొన్నారు. మున్సిపల్ ఛైర్మన్ తమపై చేస్తున్న ఆరోపణల్లో ఏ మాత్రం సత్యం లేదన్నారు. ఇల్లెందు ప్రజలు తమకు అండగా ఉన్నారని పేర్కొన్నారు. తమకు వస్తున్న ఆదరణ తట్టుకోలేకనే ఇబ్బందులకు గురిచేస్తున్నారని పేర్కొన్నారు.

### కోరం ఇంటింటి ప్రచారం

*ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:*

ఇల్లెందు కాంగ్రెస్ అభ్యర్థిగా టికెట్ ఆశిస్తున్న కోరం కనకయ్య ప్రచారాన్ని విస్తృతం చేశారు. ఇల్లెందులోని గడపగడపకు తిరుగుతూ ప్రచారాన్ని వేగవంతం చేయడంతోపాటు అనుచర వర్గాన్ని పెంచుకునే పనిలో ఉన్నారు. ఇల్లెందు పట్టణంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో సైతం కోరం ప్రచారం సాగుతుండటం విశేషం. కోరం ప్రచారంతో గెలుపుపై పార్టీ వర్గాల్లో కాంగ్రెస్ గెలుపుపై దీమా వ్యక్తం చేస్తున్నారు. గతంలో రెండు దఫాలు కాంగ్రెస్ గెలుపు ఖాయం కావడంతో ఈ దఫాసైతం కాంగ్రెస్ గెలుపు ఖాయమని నియోజకవర్గ ప్రజలు అనుకుంటున్నారు.

### ఎమ్మెల్యే పైళ్లకు శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ నాయకులు



*బీబీనగర్, ఆగస్టు 23 ప్రభాతవార్త*

భువనగిరి నియోజవకర్గ బిఆర్‌ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా మూడో సారి పైళ్ల శేఖర్‌రెడ్డిని ఎంపిక చేసి సిఎం కెసిఆర్ ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మండలంలోని మహదేవపురం గ్రామానికి చెందిన బిఆర్‌ఎస్ నాయకులు బుధవారం ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. భారీ మెజార్టీతో గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.




# ముఖ్యమంత్రి వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి

## -టీయూడబ్ల్యూజే(ఐజేయు) రాష్ట్ర నాయకులు రమణారెడ్డి

భద్రాచలం (ప్రభాతవార్త) : జర్నలిస్టుల పట్ల ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని టీయూడబ్ల్యూజే(ఐజేయు) రాష్ట్ర నాయకులు బి.వి.రమణారెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. వ్యతిరేక వార్తలు వ్రాసే జర్నలిస్ట్‌లకు ప్రభుత్వ పథకాలు నిలిపివేస్తామని సిఎం మాట్లాడటం సిగ్గుచేటని అన్నారు. యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మొబగాపు ఆనంద్‌కుమార్ మాట్లాడుతూ.. నిజాన్ని నిర్భయంగా వ్రాసే హక్కు జర్నలిస్టులకు ఉంటుందని, వ్రాయవద్దని కేసీఆర్ డిమాండ్ చేయడమంటే జర్నలిస్టులను బ్లాక్‌మెయిల్ చేసినట్లే అని అన్నారు. వ్యతిరేకంగా వార్తలు రాసే జర్నలిస్ట్‌లకు పథకాలు కట్ చేస్తామని చెప్పినట్లుగా, ప్రతిపక్షం ఎమ్మెల్యేలకు కూడా నిధులు ఇవ్వకుండా ఉంటారా అని ప్రశ్నించారు. జర్నలిస్ట్‌ల హక్కులు ఎలా సాధించుకోవాలో యూనియన్‌కు తెలుసని పేర్కొన్నారు. భద్రాచలం డివిజన్ అధ్యక్షులు తోకల నాగేశ్వరరావు, దుద్దుకూరి జ్ఞానేందర్, దిలీప్ కుమార్, క్రాంతికుమార్, లక్ష్మీనరసింహా నాయుడు, బాబు, జగన్, దుర్గారెడ్డి పాల్గొన్నారు.



# భద్రాద్రి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే నిత్యాన్నదానానికి విరాళం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో ప్రతిరోజు సుదూర ప్రాంతాల నుండి వచ్చే భక్తుల సౌకర్యార్థం నిర్వహించే నిత్యాన్నదానన్నదాన పథకానికి హైద్రాబాద్ పట్టణానికి చెందిన కే.ప్రశాంత్ భరద్వాజ్ రూ.1లక్ష విరాళాన్ని దేవస్థాన అధికారులకు అందజేశారు. బుధవారం శ్రీస్వామి వారి దర్శనార్థం విచ్చేసిన ఈయన దర్శనానంతరం ఈ విరాళాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా అంతరాలయంలో ప్రత్యేక పూజల అనంతరం దేవస్థానం ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదపండితులు వేదాశీర్వచనం అందజేసి తీర్థప్రసాద వితరణ గావించారు.

# రేపు భద్రాద్రిరామయ్య దేవస్థానంలో జరిగే సామూహిక కుంకుమార్చనలో పాల్గొనండి

## -దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త : భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో శ్రావణమాసంలో ఈ నెల 25వ తేదీన (శుక్రవారం)న వరలక్ష్మి వ్రతం సందర్భంగా శ్రీస్వామి వారి నిత్యకళ్యాణం నిర్వహించే బేడా మండపం వద్ద సాయంత్రం 4 గంటల నుండి 5 గంటల వరకు సామూహిక సహస్రనామ కుంకుమార్చన జరుపబడునని దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి బుధవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. కావున ఈ పూజా కార్యక్రమంలో ఆసక్తి గల భక్తులు పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని పేర్కొన్నారు. పూజలో పాల్గొనేందుకు టిక్కెట్ ధర రూ.200లుగా నిర్ణయించడం జరిగిందని వివరించారు. ఈ పవిత్రోత్సవాల నిర్వహణ నేపథ్యంలో ఈ నెల 26వ తేదీ నుండి 31వ తేదీ వరకు శ్రీస్వామి వారి నిత్యకళ్యాణములు బరుపబడవని కావున భక్తులు గమనించాలని కోరారు.

# ఆశ్రమ పాఠశాలలో వైద్యశిబిరం

## -సీజనల్ వ్యాధుల పట్ల విద్యార్థినిలకు అవగాహన

దుమ్ముగూడెం, ప్రభాతవార్త : దుమ్ముగూడెం పీహెచ్‌సీ వైద్యాధికారి డా.పుల్లారెడ్డి ఆధ్వర్యంలో రామచంద్రునిపేట గ్రామంలో ఉన్న గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో బుధవారం వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీజనల్ వ్యాధుల పట్ల విద్యార్థినిలకు అవగాహన కల్పించి ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని తెలిపారు. కాచి చల్లార్చిన నీటినే తాగాలని, దోమల వల్ల వచ్చే వ్యాధుల గురించి విద్యార్థినిలకు వైద్యాధికారి డా.పుల్లారెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం వైద్యసిబ్బంది పాల్గొన్నారు.



# వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టడం ఖాయం

## -కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవడం ధ్యేయంగా పనిచేయాలి

## -దుమ్ముగూడెం మండలంలో డోర్ టూ డోర్ కార్యక్రమాన్ని నిర్వహించిన యూత్‌కాంగ్రెస్

దుమ్ముగూడెం, ప్రభాతవార్త : పీసీసీ ఉపాధ్యక్షుడు పొదెం వీరయ్య ఆదేశాలతో రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివసేనారెడ్డి దిశానిర్దేశంతో దుమ్ముగూడెం మండల యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో డోర్ టూ డోర్ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. మండల పరిధిలోని అంజిపాక గ్రామంలో యూత్ కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు చింతిర్యాల సుధీర్ ఆధ్వర్యంలో జిల్లా యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడారి ప్రదీప్‌ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ డిక్లరేషన్‌లు, యూత్ డిక్లరేషన్, రైతు డిక్లరేషన్‌లపై ప్రజలకు ఇంటింటికి తిరిగి వివరించారు. వచ్చేఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కేంద్ర, రాష్ట్రాల్లో అధికారం చేపట్టడం ఖాయమని, అందుకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ పథకాలు, మ్యానిఫెస్టో గురించి ప్రజలకు వివరించాలని, మొదటి ఏడాది రూ.2లక్షల ఉద్యోగాలు, జాబ్ క్యాలెండర్, రూ.4వేల నిరుద్యోగభృతి, ఇందిరమ్మ రైతు భరోసా తదితర పథకాల గురించి ప్రజలకు వివరించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే నిరుద్యోగ యువతకు రైతులకు మేలు జరుగుతుందని వారు ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సోడి చంటిబాబు, భద్రాచలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అంబటి మణికంఠ, శ్యాం, లంక శివ, పలువురు యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏఐఎస్‌ఎఫ్ మాజీ జిల్లా అధ్యక్షులు గజ్జల సందీప్‌కు ఘన నివాళులు

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త: భద్రాచలం పట్టణంలో స్థానిక సిపిఐ కార్యాలయం నందు ఏఐఎస్‌ఎఫ్ మాజీ జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ గజ్జల సందీప్ ప్రథమ వర్ధంతి సందర్భంగా ఏఐఎస్‌ఎఫ్ బృందం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏఐఎస్‌ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి మారెడ్డి గణేష్ మాట్లాడుతూ.. అఖిల భారత విద్యార్థి సమాఖ్య(ఏఐఎస్‌ఎఫ్) ఉద్యమ నాయకుడు, విద్యారంగ సమస్యల పరిష్కారంకై నిరంతరం పోరాడిన ఘనత గజ్జల సందీప్ దని, ఆయన ఆశయ సాధనకు నేటి తరం విద్యార్థులు ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్‌ఎఫ్ బేతం ఇంద్రకీలాద్రి, నాయకులు విష్ణు, ఆకాష్, కౌశిక్, గణేష్, భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

# రెండవ ఏఎన్‌ఎంల సమస్యలు పరిష్కరించాలని ర్యాలీ, అంబేద్కర్‌కి వినతి

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త: భద్రాచలం రెండవ ఏఎన్‌ఎంల సమస్యల పరిష్కరించాలని భద్రాచలం పట్టణంలో రెండవ ఏఎన్‌ఎం, ఏఐటీయూసీ అనుబంధం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి, అనంతరం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్‌కి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి బల్లా సాయికుమార్ మాట్లాడుతూ.. ప్రజా దావకానా నుండి వైద్యాన్ని మారుమూల గ్రామాలకు పేద ప్రజలకు అందజేయడంలో వారధిగా పనిచేస్తున్న రెండవ ఏఎన్‌ఎంల రాష్ట్రవ్యాప్తంగా తమ న్యాయమైన డిమాండ్ల సాధన కొరకు సమ్మెపై రాష్ట్ర ప్రభుత్వం తక్షణం స్పందించాలని, ప్రభుత్వం చర్చలకు పిలిచి న్యాయం చేయవలసిందిగా అంబేద్కర్ సెంటర్‌లో అంబేద్కర్ విగ్రహం వద్దకు ర్యాలీగా వచ్చి వినతిపత్రం సమర్పించారు. వీరభద్రమ్మ, సమ్మక్క, స్వరాజ్య లక్ష్మి, విజయలక్ష్మి, స్వాతి, పూర్ణ, తదితరులు పాల్గొన్నారు.

# వలస గొత్తికోయ గ్రామంలో ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన

## -గ్రామంలో దోమల మందు పిచికారి చేసిన వైద్యఆరోగ్యశాఖ సిబ్బంది

దుమ్ముగూడెం, ప్రభాతవార్త : ఛత్తీస్‌ఘడ్ రాష్ట్ర సరిహద్దు దుమ్ముగూడెం మండలంలోని బక్కచింతలపాడు వలస గొత్తికోయ గ్రామంలో ఉన్న ప్రజలకు వైద్యఆరోగ్యశాఖ అధికారులు వ్యక్తి గత పరిశుభ్రత ఆరోగ్యంపై ఆ గ్రామప్రజలకు బుధవారం అవగాహన కల్పించారు. ఎంసీహెచ్ ప్రోగ్రాం జిల్లా అధికారి డా.చైతన్య, పర్ణశాల పీహెచ్‌సీ వైద్యాధికారి డా.రేణుకారెడ్డి, బక్క చింతలపాడు గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలో గర్భిణీ స్త్రీలు, గ్రామ ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ దోమ తెరలను కట్టుకోవాలని, నీరు నిల్వ లేకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, దోమల వల్ల వచ్చే జ్వరాలపై వారికి వివరించారు. ఈ సందర్భంగా గ్రామంలోని దోమలమందును పిచికారి చేశారు. అనంతరం గ్రామంలో వైద్యశిబిరం నిర్వహించి వైద్యపరీక్షలు నిర్వహించారు. ఉచితంగా మందులు పంపిణీ చేశారు. గ్రామంలోని 35 మందికి వైద్యపరీక్షలు నిర్వహించి ఇద్దర జ్వరపీడితులకు రక్తపూతలు సేకరించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అలాగే పర్ణశాల పీహెచ్‌సీ పరిధిలో ఉన్న సంగెం గ్రామాన్ని వైద్యశాఖ అధికార బృందం సందర్శించింది. సమీపంలో ఉన్న వాగును సైతం దాటి సంగెం గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలో వైద్యశిబిరం నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎన్‌ఎం పార్వతి, ఎల్.టీ.సురేష్, హెల్త్ అసిస్టెంట్ నాగేశ్వరరావు, పలువురు వైద్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.



# మధిరలో గెలిచేది కాంగ్రెస్ పార్టీనే...

## -రాష్ట్రాన్ని దోచుకుంటున్నది మీ సీఎం కుటుంబమే...- సీఎంని ప్రశ్నించే అర్హత ప్రతిపక్ష నేతదే...
## - విలేకర్ల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు సూరంశెట్టి కిషోర్



***మధిర, ఆగస్టు 23, ప్రభాతవార్త***

మధిర గడ్డ కాంగ్రెస్ పార్టీ అడ్డ అని, రానున్న ఎన్నికల్లో కూడా మధిరలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా భట్టి విక్రమార్క అఖండ మెజార్టితో విజయం సాధించనున్నారని మండల కాంగ్రెస్ పార్టీ కమిటి అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ అన్నారు. బుధవారం మధిరలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు ఆశించిన ఆకాంక్షించిన రీతిలో కాకుండా కేవలం సీఎం కుటుంబానికి రాసిచ్చినట్లుగా సీఎం కుటుంబంలో ఐదుగురు వ్యక్తులు లక్షల కోట్లు దోచుకున్నారని విమర్శించారు. రాష్ట్రంలో ప్రభుత్వ విధానాలపై ప్రజల సమస్యలపై ముఖ్యమంత్రిని ప్రభుత్వాన్ని విమర్శించే ప్రశ్నించే హక్కు ప్రతిపక్ష నేతగా తమ నాయకుడు భట్టి విక్రమార్కకు ఉన్నదని, కనీసం ఆ విషయం కూడా తెలియని జిల్లా పరిషత్ చైర్మన్ తన స్థాయిని మరిచి తమ నాయకుడిని విమర్శించడం సిగ్గుచేటన్నారు. తమ నాయకుడు చీఫ్ విప్‌గా ఉన్నకాలంలో తీసుకువచ్చిన కోట్లాది రూపాయల నిధులతో మధిర నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశారని, ఇప్పటివరకు ప్రతిపక్ష శాసనసభ స్థానంగా ఉన్న మధిరకు టీఆర్ఎస్ ప్రభుత్వం కేటాయించిన నిధులు ఎంతో వెల్లడించాలని అన్నారు. జిల్లా పరిషత్‌కు వచ్చే నిధులకు మినహా ఏ మేరకు అభివృద్ధికి సంబంధించి నిధులు తీసుకువచ్చారో కమల్‌రాజు బహిరంగ చర్చకు వచ్చి వెల్లడించాలని సవాల్ చేశారు. ప్రతిపక్ష నాయకుడిగా రాష్ట్ర ప్రజల పక్షాన ప్రభుత్వాన్ని ఐదేళ్ళుగా శాసనసభ వేదికగా ప్రశ్నించడం నిలదీయటం జరిగిందని, కేవలం జిల్లా పరిషత్ చైర్మన్‌గా మధిరకే పరిమితమైన మీరు, తమ నాయకుడిని మీ స్థాయిని విమర్శించటం సరికాదన్నారు. భట్టి విక్రమార్క గెలుపు మధిర నియోజకవర్గం అభివృద్ధితో పాటు రాష్ట్ర అభివృద్ధికి ప్రజల సంక్షేమానికి దోహదపడుతుందని, ఈ విషయం మధిర ప్రజలకు తెలుసునని అన్నారు. రానున్న ఎన్నికల్లో మరో మారు మధిరలోను, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించనుందని తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు దారా బాలరాజు, నిడమనూరి నవీన్‌రెడ్డి, చిలువూరు బుచ్చిరామయ్య, పారుపల్లి విజయ్‌కుమార్, నిడమనూరి వంశీకృష్ణ, షేక్ బాజి, షేక్ జహంగీర్, రాజేంద్ర, ఆదిమూలం శ్రీను, గౌసుద్దీన్ తదితరులు పాల్గొన్నారు




## 'తుమ్మల'బాటలోనే మేము

### -నియోజకవర్గ స్థాయి సమావేశానికి సన్నాహాలు



***మధిర,ఆగస్టు23ప్రభాతవార్త***

మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తోనే తాము నడుస్తామని, ఆయన నిర్ణయమే శిరోధార్యమని మధిర పట్టణంలోని ఆయన అనుచరులు పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని ఓనివాసగృహంలో సమావేశమైన నాయకులు మాట్లాడుతూ సుధీర్ఘరాజకీయ అనుభవంతో పాటు నిజాయితీ గలిగిన నాయకునిగా పేరున్న తుమ్మలనాగేశ్వరరావుకు పాలేరు సీటును కేటాయించకపోవడం పట్ల తీవ్ర ఆవేదనను వ్యక్తంచేసారు. 2018 ఎన్నికల్లో జరిగిన పరిణామాలు ఆయనను ఓడించేందుకు జరిగిన కుట్ర ఇతర అన్ని అంశాలు ఆయనను నాలుగున్నరేళ్ళుగా ఆందోళనకు గురిచేసి నా అధినేత,సిఎం కెసిఆర్ ఆదేశాలకు అనుగునంగా పార్టీ కార్యక్రమాలలో పాల్గొంటున్నారన్నారు. ఆయనను రాజకీయంగా ఎన్నికల్లో స్వపక్ష నాయకులే కుట్రలతో ఓడించినా ఉమ్మడి జిల్లా ప్రజల మదిలో ఆయనకు సుస్థిరస్థానం ఉన్నదన్నారు. ఆయనకు జరిగిన అన్యాయం పై అధినేత కెసిఆర్ ఇప్పటికైనా స్పందించాలని డిమాండ్‌చేసారు. రెండుమూడురోజుల్లో నియోజకవర్గ పరిధిలోని నాయకులు,కార్యకర్తలు,అభిమానులతో కలిసి సమావేశాన్ని నిర్వహించి భవిష్యత్ కార్యచరణపై నిర్ణయం తీసుకుంటామని నాయకులు ప్రకటించారు. ఈసమావేశంలో బిఆర్ఎస్ తుమ్మల అనుచర నాయకులు మొండితోకసుధాకర్‌రావు, చెరుకూరినాగార్జున, పుతుంబాకశ్రీకృష్ణప్రసాద్, మాదలరామారావు, గుర్రం వీరయ్యచౌదరి,కోటరవి,పసుపులేటిశ్రీనులతో పాటు పలువురున్నారు.

## ప్రభుత్వ వైద్యాన్ని సద్వినియోగం చేసుకోండి




***మధిర,ఆగస్టు23ప్రభాతవార్త***

ప్రజలు ప్రభుత్వ వైద్యశాలల్లో అందిస్తున్న వైద్యసేవలను సద్వినియోగం చేసుకోవాలని దెందుకూరు పిహెచ్‌సి వైద్యాధికారి డా.పృధ్వి కోరారు. బుధవారం బిపి,షుగర్ వ్యాధిగ్రస్తులకు ప్రత్యేక వైద్యచికిత్సలను అందించిన అనంతరం అయన మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం గ్రామీణ వైద్యశాలలు, పల్లెదవాఖానాలు, బస్తీదవాఖానాలలో వైద్యులు, వైద్యసిబ్బందిని అందుబాటులో ఉంచడం జరుగుతున్నదన్నారు. సాధారణ వ్యాధులతో పాటు బిపి.షుగర్ వ్యాదులకు పరిక్షలతో పాటు మందులను అందించడం జరుగుతుందన్నారు. అలాగే ఇతర వ్యాధులు, అత్యవసర వైద్యసేవలకోసం ప్రాధమిక చికిత్సల అనంతరం ప్రభుత్వపరిధిలోని సిహెచ్‌సి(వందపడకలు), ఖమ్మంలోని ప్రధాన వైద్యశాలకు పంపడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం సీజనల్ వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండడంతో పాటు అనారోగ్యసమస్యలు తలెత్తితే తక్షణమే స్థానికంగా ఉన్న పిహెచ్‌సి సెంటర్‌లకు రావాలని ఆయన ప్రజలను కోరారు.

## స్టేట్ పరిశీలకుల పిహెచ్‌సి సందర్శన



***ప్రభాతవార్త బోనకల్ : ఆగస్టు 23***

మండలంలోని ఆరోగ్య కేంద్రాన్ని హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ రీజనల్ ఆఫీసర్, రాష్ట్ర పరిశీలకులు డాక్టర్ షేక్ పర్వీన్ సుల్తానా బుధవారం సందర్శించారు. బోదకాలు నివారణా మందుల పంపిణీగురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. యాక్షన్ ప్లాన్, ఇస్తున్న మాత్రలు, డ్రగ్ స్టోర్, ల్యాబ్‌లో జరుగుతున్న పరీక్షలు, లేబర్ రూంను తనిఖీ చేశారు. ఫైలేరియా కేసులు, డెంగీ కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. మందుల పంపిణీ లో రావినూతల గ్రామంలో జరుగుతున్న సర్వేను పరిశీలించారు. కొన్ని ఇండ్లలో కుటుంబ సభ్యులతో మాట్లాడి వేసుకున్న టాబ్లేట్ల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆమె ఆరోగ్య కేంద్రం సిబ్బంది ఉన్నారు.

## మోడీ సంక్షేమ పథకాలు
# అడ్డుకుంటున్న కేసీఆర్



***ప్రభాతవార్త ఖమ్మం రూరల్ : ఆగస్టు 23***

ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సంక్షేమ పథకాలను తెలంగాణాలో అమలు కాకుండా అడ్డు పడుతున్న కేసీఆర్‌కు ప్రజలు గోరీ కడతారని బిజేపి ఒడిస్సా రాష్ట్ర బ్రహ్మగిరి ఎంఎల్ఎ ఎల్‌బి.మహాపాత్రో అన్నారు. ప్రవాస్ యోజన కార్యక్రమంలో భాగంగా పాలేరు అసెంబ్లీ పర్యటనలో ఆయన పర్యటిస్తున్నారు. దీనిలో భాగంగా ఖమ్మం రూరల్ మండలం బిజేపి నాయకులతో ఆయన బుధవారం సమావేశం రెడ్డిపల్లిలోని ఆర్‌కె.రెడ్డి పంక్షన్ హాల్‌లో జరిగింది. ఈ సమావేశంలో కిసాన్‌మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్‌రెడ్డితో కలిసి ఆయన మాట్లాడుతూ రూరల్ మండలంలో బిజేపిని పోలింగ్‌బూత్ స్థాయిలో బలోపేతం చేసేందుకు కార్యకర్తలు కలిసి కట్టుగా పని చేయాలన్నారు. కెసిఆర్ కుటుంబ, అవినీతి, నియంతృత్వ పాలన పట్ల ప్రజలు విసిగిపోయారని, కాంగ్రెస్‌ను నమ్మే స్థితిలో లేరని, అందుకే ప్రజలు బిజేపిని ప్రత్యామ్నాయంగా భావిస్తున్నారని అన్నారు. ఈ దశలో కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలన్నారు. కమ్యూనిస్టు నాయకులు కెసిఆర్‌తో పొత్తులకు వెంపర్లాడి భంగపడ్డారని అన్నారు. దిగువ స్థాయిలో కమ్యూనిస్టు కార్యకర్తలు శ్రమిస్తుంటే గుండుగుత్తగా తమ పార్టీలను కెసిఆర్‌కు తాకట్టు పెట్టారని కమ్యూనిస్టు నాయకులను ప్రజలు క్షమించరని అన్నారు. ఈ నెల 27న ఖమ్మం నగరంలో జరిగే అమిత్‌షా సభకు తరలి రావాలని కోరారు. అనంతరం ముత్తగూడెంలో ఉత్తమ రైతు అవార్డు గ్రహీత అనుముల రామిరెడ్డి వ్యవసాయ క్షేత్రాన్ని పరిశీలించారు. సేంద్రీయ వ్యవసాయంలో రైతులకు ప్రేరణగా ఉన్న రామిరెడ్డిని సన్మానించారు. కిసాన్ మోర్చా మండలాధ్యక్షులు భట్టు నాగరాజు యాదవ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలోబిజెపి జిల్లా అధ్యక్షులు నున్న రవికుమార్, బిజేపి జిల్లా అధికార ప్రతినిధి నూకల రామ్మోహన్ రెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షులు కోటమర్తి సుదర్శన్, నాయకులు నకిరేకంటి వీరభద్రం, వీరెల్లి లక్ష్మయ్య, జిల్లా అధికార ప్రతినిధి విజయ రెడ్డి, మండల అధ్యక్ష కార్యదర్శులు కొమరబత్తిని వెంకన్న, లంకసాగర్ మద్ది రాఘవరెడ్డి, గిరిజన మోర్చా నాయకులు బానియా నాయక్, బాపనూక రామయ్య, ఉపేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## చంద్రయాన్-3 విజయవంతం పై ఆదర్శ విద్యార్థుల విజయోత్సవం



***చింతకాని, ఆగస్టు 23, ప్రభాతవార్త :***

చంద్రయాన్-3 విజయవంతం దేశానికి ఎంతో గర్వకారణమని నాగులవంచ శ్రీ ఆదర్శ హైస్కూల్ కరస్పాండెంట్ బోడేపూడి కిరణ్, ప్రిన్సిపాల్ చావా అరుణ్‌కుమార్ బుధవారం పేర్కొన్నారు. గత నెల 14వ తేదీ ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీవారి కోట నుండి ప్రయోగించబడిన చంద్రయాన్-3 విజయవంతంగా చంద్రునిపై ల్యాండింగ్ కావడం పట్ల పాఠశాలలో విజయోత్సవం నిర్వహించారు. చంద్రుని దక్షిన దృవం పై విజయవంతంగా ల్యాండర్‌ను దింపటం శాస్త్రవేత్తల కృషి పట్టుదలకు నిదర్శమని వారు పేర్కొన్నారు. భారత అంతరిక్ష చరిత్రలో సువర్ణ ఘట్టం సాకారమైనట్లు వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు విజయోత్సవ సింబల్‌ను చూపుతూ హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బోళ్ళ రేణ/క, గోపి, జొన్నలగడ్డ శ్రీనివాస్, అమరబోయిన సురేష్, పార్వతి, ఆర్ వినీల, త్రివేణి, చెరుకుపల్లి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

------------------------------------------------------




# 18 సంవత్సరాలు నిండే ప్రతీ ఒక్కరూ నూతన ఓటరుగా నమోదు కావాలి

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల**

*కొత్తగూడెం, ఆగస్టు 23 - ప్రభాతవార్త:*

అక్టోబర్ 1వ తేదీ నాటికి 18 సంవత్సరాలు నిండే ప్రతీ ఒక్కరూ నూతన ఓటరుగా నమోదు కావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల అన్నారు. బుధవారం ఐడీవోసీ మినీ సమావేశ మందిరంలో నూతన ఓటరు నమోదు, ఓటరు ముసాయిదా పరిశీలన, ప్రత్యేక క్యాంపులు నిర్వహణ, పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లు, పోలింగ్ ఏజెంట్లు నియామకం తదితర అంశాలపై రాజకీయ పార్టీల ప్రతినిదులతో సమావేశం అయ్యారు. ఈ నెల 21వ తేదీన ముసాయిదా ప్రకటించడం జరిగిందని, అన్ని పోలింగ్ కేంద్రాలు, రిటర్నింగ్ అధికారుల కార్యాలయాలు, తహసీల్దార్ల కార్యాలయాల్లోనూ బూత్‌స్థాయి అధికారులతో పాటు అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధుల వద్ద



ముసాయిదా ఓటరు జాబితా అందుబాటులో ఉంటుందని, పరిశీలన చేసి ఏమైనా తప్పులుంటే నిర్ణీత ప్రొఫార్మాలలో ధరఖాస్తులు అందజేయాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రాంబాబు, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు ప్రసాద్, రంగ ప్రసాద్, నవీన్, బీఎస్పీ నుంచి యెర్రా కామేష్, బీఆర్ఎస్ నుంచి అన్వర్‌పాషా, నాగా సీతారాములు, జమలయ్య, అన్నవరపు సత్యనారాయణ, పాపారావులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌తో విప్ రేగా కాంతారావు భేటీ

*కొత్తగూడెం, ఆగస్టు 23 - ప్రభాతవార్త:*



జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆలాతో ప్రభుత్వ విప్ రేగా కాంతారావు ప్రత్యేక భేటీ అయ్యారు. జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆలతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. వారితో జిల్లాలోని పలు అభివృద్ధి కార్యక్రమాలపై ఇతర మౌలిక వసతుల కార్యక్రమాలపై సుధీర్ఘంగా చర్చించారు.

## సీఈఆర్ క్లబ్ పునర్నిర్మాణం పనులను పర్యవేక్షించిన రజాక్

*కొత్తగూడెం, ఆగస్టు 23 - ప్రభాతవార్త:*




సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని సీఈఆర్ క్లబ్‌లో పునర్నిర్మాణ పనులను క్లబ్ సెక్రటరీ, టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ పర్యవేక్షించారు. సివిల్ పనులు త్వరగా పూర్తి చేయాలని, సీఈఆర్ క్లబ్‌లో కొన్ని మార్పులు చేర్పులు చేయాలని అన్నారు. సీఈఆర్ క్లబ్ ఎంట్రెన్స్‌లో షెడ్డు, కుకింగ్ షెడ్డు, గెస్ట్ రూమ్‌లలో వెస్ట్రన్ బాత్‌రూం, తదితర పనులను పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ వెల్ఫేర్ ఆఫీసర్, క్లబ్ సెక్రటరీ శ్రావణ్‌కుమార్, క్లబ్ జాయింట్ సెక్రటరీ లిక్కి చంద్రశేఖర్, చిలక రాజయ్య, చెరిపల్లి నాగరాజు, ఎండీ సత్తార్‌పాషా, రవి, నాగమోహన్, రమేష్, భానుచందర్, నరేష్, నాగేశ్వరరావులు పాల్గొన్నారు.

## చంద్రయాన్3 విజయవంతంగా సందర్భంగా ర్యాలీ

*కొత్తగూడెం టౌన్, ఆగస్టు 23 - ప్రభాతవార్త:*

చంద్రయాన్ 3 విజయవంతమైన సందర్భంగా వివేకవర్ధని పాఠశాల విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించారు. జిల్లా విద్యాశాఖ మానిటరింగ్ అధికారి నాగరాజశేఖర్ భారత శాస్త్రవేత్తలు సాధించిన గొప్ప విజయమని విద్యార్థులు చిన్న నాటి నుంచి శాస్త్రా సాంకేతిక రంగం వైపు వెల్లడానికి ఇటువంటి కార్యక్రమంలో వారిని భాగస్వామ్యం చేయడం హర్షించదగ్గ విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం అమ్మ మహేష్, షేక్ దస్తగిరి, శ్రీనగర్‌కాలనీ ఉప సర్పంచ్ లగడపాటి రమేష్‌చంద్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రముఖ తెలుగు స్వాతంత్ర్య సమరయోధులపై ఛాయాచిత్ర ప్రదర్శన

**- ప్రారంభించిన అదనపు కలెక్టర్ రాంబాబు**

*కొత్తగూడెం, ఆగస్టు 23 - ప్రభాతవార్త:*



ఆజాదికా అమృత్ మహోత్సవాల్లో భాగంగా కొత్తగూడెం రైల్వే స్టేషన్ ప్రాంగణంలో తెలుగు స్వాతంత్ర్య సమరయోధులు, మేరా మాటి మేరా దేశ్‌పై కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ పరిధిలోని సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఏర్పాటు చేసిన ఛాయాచిత్ర ప్రదర్శనను జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు ప్రారంభించారు. ఎంతోమంది త్యాగధనుల వీరోచిత పోరాట ఫలితమని, స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్న తెలుగు వారిని స్మరించుకునేందుకు ఇదొక చక్కని వేదికని, ఇలాంటి ఛాయాచిత్ర ప్రదర్శనల ద్వారా యువత, నాటి ఉద్యమ వీరుల త్యాగాలను తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డీపీఆర్వో శ్రీనివాస్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## వచ్చేనెల 15 నాటికి పాఠశాలల మరమ్మతులు చేయాలి

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల**

*కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఆగస్టు 23 - ప్రభాతవార్త:*



మన ఊరు మనబడి కార్యక్రమంంలో చేపట్టిన పాఠశాలల మరమ్మతు పనులను వచ్చేనెల 15వ తేదీ నాటికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల అన్నారు. బుధవారం ఐడీవోసీ మినీ సమావేశ మందిరంలో మన ఊరు మనబడి పనుల ప్రగతిపై డీఆర్‌డీవో, విద్యా, ఇంజనీరింగ్ అధికారులతో సమావేశమయ్యారు. పనుల్లో నాణ్యత పాటించాలని, నాణ్యతలేకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీవో మధుసూధన్ రాజు, డీఈవో సోమశేఖరశర్మ తదితరులు పాల్గొన్నారు.

## హమాలీ కార్మికుల రేట్ల ఒప్పందంపై చర్చలు జరపాలని వినతి

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త:*



చెన్నుపాటి ట్రాన్స్ పోర్టు హమాలీ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో బుధవారం ఛాంబర్ ఆఫ్ కామర్స్ సెక్రటరీ కంభంపాటి సురేష్‌ని కలిసి హమాలీ కార్మికుల సమస్యలపై మెమోరాండం సమర్పించారు. సిఐటియు నాయకులు ఎన్.నాగరాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యురాలు మర్లపాటి రేణుక మాట్లాడుతూ.. చెన్నుపాటి లారీ ట్రాన్స్ పోర్టు విజయవాడ, హైదరాబాద్ సరుకు రవాణా విభాగం ఎగుమతి దిగుమతి పనులు నిర్వహిస్తున్న హమాలీ కార్మికుల రేట్లు ఒప్పందం 2019లో జరిగిందని, తరువాత ఒప్పందం 2021 రేట్ల ఒప్పందం జరగాల్సి ఉండగా కార్మికులు మంచి మనసుతో ఆలోచించి కరోనా కష్టకాలంలో వ్యాపారాలు జరగక వ్యాపారస్తులు నష్టపోయారని, రేట్లు ఒప్పందం రెండు సంవత్సరాలు వాయిదా వేయడం జరిగిందని, 2019 ఒప్పందం ప్రకారం ఇప్పటికీ వారు పనిచేస్తున్నారని, అదే రేట్లు తీసుకుంటున్నారని, ఇప్పటికైనా వ్యాపార వర్గాలు ట్రాన్స్ పోర్టు హమాలీ వర్కర్స్ రేట్ల వేతన ఒప్పందాన్ని చాంబర్ ఆఫ్ కామర్స్ వారు 15 రోజులలోపు చర్చలు జరిపి ఒప్పందం చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు టౌన్ నాయకులు పి.సంతోష్, జి.లక్ష్మీకాంత్, హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు సత్తిబాబు, శ్రీను, నరసింహారావు, నాగయ్య, సురేష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయాన్ని సందర్శించిన విప్

*కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఆగస్టు 23 - ప్రభాతవార్త:*

జిల్లా గ్రంథాలయాన్ని ప్రభుత్వ విప్ రేగా కాంతారావు సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్ ఆయనకు పుష్పగుచ్చం అందించి స్వాగతం పలికారు. శాలువ కప్పి సత్కరించారు. అభ్యర్థులు సాధజంచిన ఫలితాలే ఈ గ్రంథాలయం పనితీరుకు గీటురాయి లాంటిదని అన్నారు. గ్రంథాలయాన్ని ఆయన ఆకస్మికంగా సందర్శించి అభ్యర్థులతో మాట్లాడారు. ఈ మధ్య విడుదలైన ఎస్సై ఫలితాల్లో గ్రంథాలయంపై ఆధారపడి చదివిన ముగ్గురికి ఎస్సై ఉద్యోగాలు రావడం అభినందనీయమని అన్నారు.



# పురుగుమందుల వ్యాపారి ఇంట్లో భారీ దోపిడీ

**- సుమారు రూ.15 లక్షల నగదు...**

**15 లక్షల విలువైన బంగారు**

**ఆభరణాలు చోరీ**

**- ఘటనపై విచారణ**

**జరుపుతున్న పోలీసులు**



జూలూరుపాడు, ఆగస్టు 23 - ప్రభాతవార్త:

జూలూరుపాడు మండలంలోని పడమటి నర్సాపురంకు చెందిన పురుగుమందుల వ్యాపారి చెరుకుమల్లి రుక్కయ్య ఇంటికి కారులో వచ్చిన నలుగురు దుండగులు కత్తులతో బెదిరించి తలుపులు వేసి ఇంట్లో ఉన్న ఇంటి బీరువాలో ఉన్న నగదు సుమారు రూ.15 లక్షలతో పాటు రూ.15 లక్షల విలువ చేసే బంగారు ఆభరణాలను ఎత్తుకెళ్లినట్లు బాధితుడు తెలిపారు. కారులో వచ్చిన నలుగురు దుండగులు ఇద్దరు గేట్ బయట ఉండి ఇద్దరిని లోపలికి పంపించి మొదట పోలీసులమని చెప్పి ఆ తర్వాత దొంగ పురుగుమందులు అమ్ముతున్నావంటూ లోపలికి ప్రవేశించి దుండగులు వ్యాపారి రుక్కయ్యని వారి చేతుల్లో ఉన్న కత్తులతో బెదిరించి ఒ గదిలో బంధించి వ్యాపారి భార్యతో బీరువా తాళం తీయించి అందులో ఉన్న బంగారు వస్తువులు, నగదును ఎత్తుకెళ్లారు. ఎవరికైనా ఫోన్ చేసినా చంపుతామంటు దుండగులు వచ్చిన కారులోనే తిరిగి వెళ్లారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. కొత్తగూడెం నుంచి క్లూస్ టీమ్‌ను రప్పించారు. జరిగిన ఘటనపై సీఐ శ్రీనివాస రావు, ఎస్సై పురుషోత్తంలు విచారణ చేపట్టారు.

**- విచారణ చేపట్టాం : సీఐ శ్రీనివాసరావు :** మంగళవారం రాత్రి పడమటి నర్సాపురంలో జరిగిన చోరీ ఘటనపై విచారణ చేపట్టామని సీఐ శ్రీనివాసరావు తెలిపారు. సీసీ ఫుటేజ్ పరిశీలిస్తున్నామని, పూర్తి విచారణ నిర్వహించి త్వరలోనే నిందితులను పట్టుకుంటామని అన్నారు.

## రేణుకాచౌదరిని కలిసిన గద్దల

పాల్వంచ, ఆగస్టు 23 - ప్రభాతవార్త:



ప్రజాచైతన్య సభకు విచ్చేసిన మాజీ కేంద్ర మంత్రి రేణుకా చౌదరిని బుధవారం కొత్తగూడెం క్లబ్‌లో పాల్వంచ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గద్దల రమేష్ మర్యాద పూర్వకంగా కలిశారు. తొమ్మిది ఏండ్లుగా కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేకపోయినా నమ్ముకున్న పార్టీ కోసం పనిచేస్తున్న పార్టీయే ప్రాణంగా నమ్ముకొని ఉన్న కార్యకర్తలను గుర్తించాలని కోరారు. వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే కాబట్టి వారికి కాంగ్రెస్‌పార్టీలో సముచిత స్థానం కల్పించాలని కోరారు.

## బురద నీటిని తాగేది ఎలా.?

**- సీఎంకి ఫిర్యాదు చేసిన చలనం లేదు**

**- కలెక్టర్‌ను కలిసిన యెర్రా కామేష్**

కొత్తగూడెం, ఆగస్టు 23 - ప్రభాతవార్త:



కొత్తగూడెం పట్టణ ప్రజలకు కిన్నెరసాని ద్వారా సరఫరా అయ్యే నీటి బురదమయంగా ఉంటుందని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ ఎదుట బురదనీటి బాటిళ్ళు, ప్లకార్డులతో నిరసన తెలిపారు. అనంతరం కలెక్టర్ ప్రియాంక ఆల ను కలిసి కిన్నెరసాని ద్వారా సరఫరా అయ్యే బురద నీటిని ఆమెకు చూపించి వినతిపత్రం అందజేశారు. వేసవికాలంలో పట్టణ ప్రజలకు 10 నుంచి 15 రోజులకు ఒకసారి మంచినీటి సరఫరా చేసిన అధికారులు వర్షాకాలంలో బురదనీటిని సరఫరా చేస్తున్నారని, నెల రోజుల నుంచి బురద నీరు సరఫరా చేసునతన్న స్థానిక ఎమ్మెల్యే కానీ, మున్సిపల్ పాలకపక్షం కానీ స్పందించడం లేదని, విషయం సీఎంకు తెలియాలనే ఉద్దేశంతో బురదనీటిని సీఎంకు పార్శిల్ చేసినా నేటికీ ఫలితం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో గంధం మల్లికార్జున్‌రావు, సాయి, వంగా రవిశంకర్, లత, కోమలి తదితరులు పాల్గొన్నారు.



## సింగరేణి విద్యాసంస్థల్లో మేరీ మాటి - మేరా దేశ్

**- మొక్కలు నాటిన డైరెక్టర్ (పా) బలరాం**

కొత్తగూడెం, ఆగస్టు 23 - ప్రభాతవార్త:



సింగరేణి జూనియర్, డిగ్రీ మహిళా కాలేజీ, సింగరేణి పాఠశాలలో పర్యావరణ కెప్టెన్ల ఎంపిక చేశారు. సంస్థ డైరెక్టర్ (పా) బలరాం విద్యాసంస్థల్లో పర్యావరణంపై ప్రత్యేక సిలబస్ ఏడాది పొడవునా పర్యావరణ చైతన్య కార్యక్రమాలు 'మేరా మాటి - మేరా దేశ్' కార్యక్రమం నిర్వహించారు. సింగరేణి విద్యాసంస్థ ఆధ్వర్యంలో ఆరు జిల్లాల్లో నిర్వహిస్తున్న అన్ని కళాశాలలు, పాఠశాలల్లో పర్యావరణ అవగాహన, చైతన్యం కల్పించడం, ఏడాది పొడవునా అనేక పర్యావరణ హిత కార్యక్రమాలు నిర్వహించడం కోసం ప్రతీ తరగతి నుంచి ఒక చురుకైన విద్యార్థిని పర్యావరణ కెప్టెన్‌గా ఎంపిక చేసే కార్యక్రమంలో భాగంగా బుధవారం ఆయన మొక్కలు నాటి విద్యార్థులకు బ్యాడ్జిలను అందించారు. ఈ కార్యక్రమంలో జీఎం ఎడ్యుకేషన్ వెంకటేశ్వరరావు, ఏజీఎం పర్సనల్ బెనెడిక్ట్, నికోలస్, పర్సనల్ మేనేజర్ వరప్రసాద్, ప్రిన్సిపాల్స్ శారద, సంధ్యారాణి, ప్రభాకరలు పాల్గొన్నారు.

## విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు పోస్టర్ విడుదల

కొత్తగూడెం, ఆగస్టు 23 - ప్రభాతవార్త:



అక్టోబర్ 30వ తేదీ నుంచి నవంబర్ 5వ తేదీ వరకు నిర్వహించే విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు 2023 సందర్భంగా మూడు నెలల ముందునుంచే కార్యక్రమాలను ఈ నెల 16 నుంచి నవంబర్ 15వ తేదీ వరకు నిర్వహించాల్సిందిగా విజిలెన్స్ విభాగం ఉత్తర్వులు జారీ చేశారు. దానికి అనుగుణంగా సీఎండీ ఆదేశాల మేరకు సింగరేణిలో కూడా వివిధ కార్యక్రమాలు నిర్వహించాల్సిందిగా ఆదేశించారు. ఇందులో భాగంగా సింగరేణి ప్రధాన కార్యాలయంలో డైరెక్టర్ (పా) బలరాం చేతుల మీదుగా పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో జీఎం విజిలెన్స్ ప్రసాదరావు, డీజీఎం విజిలెన్స్ వీఎస్‌వీఎస్ఆర్ శాస్త్రీ, విజిలెన్స్ శాఖ అధికారులు రాజేందర్‌రెడ్డి, జి.రాంచందర్, పీవీఎస్ శాస్త్రీ, టీవీ చలపతిరావు, సమ్మయ్య, ఎండీ హసీం పాషా తదితరులు పాల్గొన్నారు.




## అర్హులైన పేదలందరికీ ఇంటి స్థలాలు, గృహలక్ష్మీ ఇళ్లు మంజూరు చేయాలి

కొత్తగూడెం టౌన్:, ఆగస్టు 23 - ప్రభాతవార్త:



అర్హులైన పేదలందరికీ ఇంటి స్థలాలు, గృహలక్ష్మీ ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ సీపీఐ నేతలు జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబును కలిసి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. సీపీఐ పట్టణ కార్యదర్శి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వై.శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ... మున్సిపాలిటీ పరిధిలో గృహలక్ష్మీ ఇండ్లు పట్టా రిజిస్ట్రేషన్‌తో పాటు 100 గజాల లోపు ఉన్న వారికి మాత్రమే ఇసానతమని, సర్వేకు వచ్చిన అధికారులు చెప్పున్నారని, దీంతో పేదలు ఆందోళన చెందుతున్నారని అన్నారు. డబుల్‌బెడ్‌రూం ఇండ్లు రాని వారికి ఇంటి స్థలాలు ఇస్తామని ప్రభుత్వం చెప్పిన విధంగా వారందరికీ ఇవ్వాలని కోరారు. కంచర్ల జమలయ్య, బోయిన విజయకుమార్‌లు పాల్గొన్నారు.

## కూరా శ్రీధర్ ఆధ్వర్యంలో హరితహారం

లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 23 - ప్రభాతవార్త:



కూరా బాలకృష్ణ చారిటబుల్ సర్వీసెస్ కూరా శ్రీధర్ ఆధ్వర్యంలో ప్రశాంతినగర్‌లో పెండ్యాల కిరణ్ స్థలంలో మొక్కలు నాటారు. లక్ష్మీదేవికి ఎంతో ఇష్టమైన కదంబం మొక్కలు నాటారు. పెండ్యాల కిరణ్, కొయ్యడ నగేష్, శ్రీనివాస్, అశోక్, మదన్‌లాల్ పాల్గొన్నారు.

## నేడు మంత్రి పువ్వాడ, ఎమ్మెల్యేల పర్యటనను జయప్రదం చేయండి

పాల్వంచ, ఆగస్టు 23 - ప్రభాతవార్త:

ఈ నెల 24వ తేదీ గురువారం నాడు ఉదయం 11 గంటలకు రాష్ట్ర రవాణాశాఖా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావులు పాల్వంచలో పర్యటించి అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభిస్తారని డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. బుధవారం పాత పాల్వంచలో బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మంతపురి రాజుగౌడ్ అధ్యక్షతన బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. డీఎంఎఫ్‌టీ కింద రూ.60 కోట్లు మంజూరై అయ్యాయని,పాల్వంచ నవభారత్ సెంటర్‌లో వాటికి సంబంధించిన పైలాన్‌ను ప్రారంభించనున్నారని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌వీఆర్‌కే ఆచార్యులు, మల్లెల శ్రీరాంమూర్తి, భూక్యా వీరన్న, గుగులోత్ రాంబాబు, నవభారత్ ఆనంద్, దాబా శంకర్, సంజయ్‌నగర్ కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.



# కోనేరు చిన్ని బీఆర్ఎస్‌లోకి రావడం పార్టీకి మరింత బలం

- సీఎం కేసీఆర్ మూడోసారి సీఎం చేయడమే అంతిమ లక్ష్యం
- జిల్లాలో ఐదు స్థానాలు గెలవడం ఖాయం
- విలేకరుల సమావేశంలో విప్ రేగా కాంతారావు



**లక్ష్మీదేవిపల్లి, ఆగష్టు 23 – ప్రభాతవార్త:** బీజేపీ పార్టీని వీడి బీఆర్ఎస్‌లో చేరబోతున్న కోనేరు సత్యనారాయణ నివాసంలో ఏర్పాటు చేసిన అల్పాహారం విందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు హాజరయ్యారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో పాల్గొన్నారు. బీజేపీ పార్టీ జిల్లా అధ్యక్షుడిగా పనిచేసి ఎంతో సౌమ్యుడిగా, వివాదరహితుడిగా పేరున్న కోనేరు సత్య నారాయణ బీఆర్ఎస్‌పార్టీలోకి సాదరంగా స్వాగతం పలుకుతున్నామన్నారు. జిల్లాలోని ఇది ఒక శుభ పరిణామం, అని, కోనేరు కుటుంబం జిల్లాలో సుపరిచిత కుటుంబమని, చిత్రం అనేక మందికి సేవలు అందించిన కుటుంబమని, జిల్లాలో పరిచయం ఉన్న కోనేరు కుటుంబం బీఆర్ఎస్ పార్టీలో జాయిన్ కావం ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పార్టీకి లాభం జరుగుతుందని అన్నారు. కోనేరు సత్యనారాయణ తండ్రి కోనేరు నాగేశ్వరరావు మంత్రిగా జిల్లాకు అనేక సేవలు చేశారని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ దిండిగల రాజేందర్, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ మోరె భాస్కర్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి షేక్ అన్వర్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు యూసుఫ్, చందు నాయక్, మోరె రమేష్, పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



## సీఎంవోకు ఘన సన్మానం

**మణుగూరు, ప్రభాతవార్త, ఆగష్టు 23 ః** సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా ఆసుపత్రిని బుధవారం ఛీఫ్ మెడికల్ ఆఫీసర్(సీఎంవో) బి.వెంకటేశ్వరరావు పరిశీలించారు. ఈ నెలలో పదవీ విరమణ పొందుతున్న సందర్భాన్ని పురస్కరించుకుని ఏరియాకు విచ్చేసిన సీఎంవో వెంకటేశ్వరరావును ఏరియా ఎస్వోటూ జీఎం ఈసం కృష్ణయ్య ఆధ్వర్యంలో ఆసుపత్రి సిబ్బంది ఘనంగా సన్మానించి ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్, డిప్యూటీసీఎంవో మేరీ కుమారి, డాక్టర్లు జ్యోతిర్మయి, శేషగిరిరావు, సురేష్, వెంకటరమణ, రవికుమార్, సులోచన, అణురాధ, అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాదులకు హెల్త్ కార్డులు పంపిణీ



**మణుగూరు, ప్రభాతవార్త, ఆగష్టు 23 ః** మణుగూరు ప్రథమ శ్రేణి జ్యూడీషియల్ మెజిస్ట్రేట్ కోర్టు ఆవరణలో బుధవారం మణుగూరు కోర్టు న్యాయవాదులకు మెజిస్ట్రేట్ వెంకటేశ్వర్లు చేతుల మీదుగా హెల్త్ కార్డులు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర బార్ కౌన్సిల్ న్యాయవాదుల సంక్షేమం, ఆరోగ్యం నిమిత్తం చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోషియేషన్ అధ్యక్షులు శ్రీనివాసరావు, న్యాయవాదులు నర్సింహారావు, బి.శ్రీనివాస్, కిషన్, సూర్యం, శైలజా, కవిత, సంధ్య, సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన ప్రభుత్వ విప్ రేగా



**మణుగూరు, ప్రభాతవార్త, ఆగష్టు 23 ః** మణుగూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని బుధవారం ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు సందర్శించి పరిశీలించారు. ఆసుపత్రిలో అన్ని వార్డులు కలియ తిరిగి చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించి అందుతున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులను పాములతో పోల్చడం కేసిఆర్‌కు సరికాదు

-టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి అనిల్‌రెడ్డి



**భద్రాచలం, ప్రభాతవార్త :** పత్రికా వ్యవస్థను ఫోర్త్ ఎస్టేట్‌గా భావించే వర్కింగ్ జర్నలిస్టులను రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు పాములతో పోల్చడం సరికాదని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి కర్ర అనిల్‌రెడ్డి అన్నారు. బుధవారం భద్రాచలం పట్టణంలో టీడబ్ల్యూజేఎఫ్ కార్యాలయంలో జరిగిన అత్యవసర సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ .. తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టులు కీలక పాత్ర వహించారని, యాజమాన్యాలనే ఎదిరించి తెలంగాణ కనుగుణంగా వార్తలు రాశారని, అందువల్లనే తెలంగాణ రాఊనం సిద్ధించిందని, ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రమాణ స్వీకరం చేసినప్పుడు రాగద్వేషాలు లేకుండా పరిపాలన చేస్తానని ప్రతిజ్ఞ చేసి ఈ రోజు జర్నలిస్టులు ప్రభుత్వానికి సహకరించట్లేదని, కొందరికి మాత్రమే ఇండ్ల స్థలాలు ఇస్తామనడం ఎంతవరకు సమంజసమని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి స్థానంలో ఉన్న కేసిఆర్ అందరికి ఒకే రంగా చూడాలని, వృత్తిలో భాగంగా కొంతమంది నిర్వర్తిస్తున్న ప్రభుత్వ వ్యతిరేక పనులను ఎత్తి చూపిన జర్నలిస్టులను దోషులుగా చూడడం సరికాదని, వర్కింగ్ జర్నలిస్టులు సమాజంలో జరిగే సంఘటనలు వెలికి తీస్తూ ప్రజలకు, ప్రభుత్వాలకు మధ్య వారధులుగా పనిచేస్తూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లో తీసుకెళ్ళడంలో కీలక భూమిక పోషిస్తున్నారని అన్నారు. జర్నలిస్టులు పట్ల తనకు అమితమైన గౌరవ మర్యాదలు ఉన్నాయని, ఒకప్పుడు చెప్పిన ముఖ్యమంత్రి కేసిఆర్ ఇప్పుడు జర్నలిస్టులను పాములతో పోల్చడం అంటే జర్నలిస్టు సమాజాన్నే అవమానించినట్లు అని ఆరోపించారు. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇచ్చే ప్రక్రియ చివరి దశలో ఉందని ముఖ్యమంత్రి కేసిఆర్ చెప్పిన విషయాన్ని తాము స్వాగతిస్తున్నామన్నారు. ఈ మేరకు టీడబ్ల్యూజేఎఫ్ తలపెట్టిన రాష్ట్ర స్థాయి సదస్సును సైతం వాయిదా వేస్తున్నట్లు ఆయన తెలిపారు. సమావేశంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పూదోట సూరిబాబు, గుండెబోయిన వెంకటేశ్వర్లు, కోశాధికారి దొడ్డి హరినాగవర్మ, జిల్లా ఉపాధ్యక్షులు తోట రమణమూర్తి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కఠారి కృష్ణ, రాష్ట్ర కమిటీ సభ్యులు డి.రవికుమార్, జిల్లా సహాయ కార్యదర్శి సాయి సంపత్‌కుమార్‌రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు నాగేంద్రప్రసాద్‌యాదవ్, లక్ష్మణ్, గోపి, పుష్పగిరి, రాధాకృష్ణ, సుమన్, మిత్ర తదితరులు పాల్గొన్నారు.



## జయహో చంద్రయాన్-3... సాహో ఇస్రో

### మణుగూరులో ఎక్సలెంట్ విద్యార్థుల మానవహారం



**మణుగూరు, ప్రభాతవార్త, ఆగష్టు 23 ః** ప్రపంచ చరిత్రలోనే మైలురాయిగా నిలిచిపోయిన రోజు అదే చంద్రయాన్-3 మూన్ మిషన్ సక్సెస్ పట్ల మణుగూరు పట్టణంలోని బుధవారం ఎక్స్‌లెంట్ విద్యాసంస్థల విద్యార్థులు జయహో చంద్రయాన్-3... సాహో ఇస్రో అంటూ నినదించారు. చంద్రయాన్-3 మూన్ మిషన్ చంద్రుడి దక్షిణ ధృవం మీద అడుగు పెట్టడంతో ఆనందంతో హర్షం వ్యక్తం చేశారు. తొలుత చంద్రయాన్-3 ప్రయోగం విజయాన్ని కాంక్షిస్తూ మూన్ మిషన్ విజయం సాధించాలని ఎక్స్‌లెంట్ స్కూల్ విద్యార్థులు మానవహారం ప్రదర్శించారు. అదే విధంగా చంద్రయాన్-3 నమూనాను విద్యార్థులు తయారు చేసి ప్రదర్శించారు. ఈ ప్రదర్శనలో ఎక్స్‌లెంట్ విద్యాసంస్థల ఛైర్మన్ యూసఫ్ షరీఫ్, డైరెక్టర్ యాకూబ్ షరీఫ్, ఖాదర్ షరీఫ్, ప్రిన్సిపాల్ సమీనా నయ్యర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి శంఖారావం జయప్రదం చేయాలి

### -మణుగూరు మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు డాక్టర్ దుస్సా సమ్మయ్య



**మణుగూరు, ప్రభాతవార్త, ఆగష్టు 23 ః** వచ్చే నెల 3న హైద్రాబాద్ సరూర్ నగర్ కొండా బాపూజీ ప్రాంగణంలో నిర్వహించతలపెట్టిన పద్మశాలి శంఖారావం జయప్రదం చేయాలని మణుగూరు మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు డాక్టర్ దుస్సా సమ్మయ్య అన్నారు. ఆయన బుధవారం మణుగూరు పద్మశాలి సంఘం భవన్‌లో ఆ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్‌తో కలిసి ప్రచార పోస్టర్ ఆవిష్కరించి మాట్లాడారు. రాజకీయాలకు అతీతంగా పద్మశాలి కులం అభ్యర్థులకే మద్దతు తెలపాలన్నారు. రాజకీయంగా కొన్ని పార్టీలు చిన్న చూపు చూస్తున్నాయని వారికి ఓటు ద్వారా బుద్ది చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు కోట శ్రీనివాస్, రుద్ర నాగరాజు, కొలిపాక ప్రభాకర్, వెంకట్రావ్, లక్ష్మీనారాయణ, ఎ.వెంకన్న, కనకయ్య, కోటేశ్వరరావు, ప్రసాద్, శ్రీనివాస్, బి.వెంకన్న పాల్గొన్నారు.

## చంద్రయాన్-3 విజయాన్ని ఆకాంక్షిస్తూ లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థుల ప్రదర్శన

**భద్రాచలం ప్రభాతవార్త:**



మన దేశంలోని శ్రీహరికోటలోని సతీష్ ధావన్ అంతరిక్ష పరిశోధనా కేంద్రం నుండి 2023 జూలై 14 మధ్యాహ్నం ఎల్‌వీఎం 3-ఎం4 రాకెట్‌లోకి అంతరిక్షంలోకి పంపించారు. బుధవారం సాయంత్రం చంద్రుని దక్షిణ ధృవం ప్రాంతంలో సాఫ్ట్ లాండింగ్ సాధించిన దానిలో ప్రపంచంలో భారత్ అగ్రగామి దేశం ఉండాలని కోరుకుంటూ లిటిల్ ఫ్లవర్స్ యాజమాన్యం వారు చిన్నారులుచే ఇస్రో ఆకారంలో ప్రదర్శన నిర్వహించారు.

## చంద్రుడిపై మన అడుగు అద్భుత విజయం

**-రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర**

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**



భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) చేపట్టిన మూన్ మిషన్ చంద్రయాన్-3 విజయవంతం అవడం చరిత్రలో అత్యంత అద్భుత విషయమని, రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర అన్నారు. బుధవారం సాయంత్రం 6:04 గంటలకు విక్రమ్ ల్యాండర్ చంద్రుడి దక్షిణ ధృవంపై సునాయాసంగా అడుగిడింది అన్నారు. దీంతో ఈ ఘనత సాధించిన తొలి దేశంగా భారత్ నిలిచిందని అన్నారు. దీంతో చంద్రుడిపై మన తొలి అడుగు పడినట్లైందన్నారు. ఇది మన విజయ కీర్తి పతాకంలో మరో మైలు రాయి వంటిదని అన్నారు. ఈ స్ఫూర్తితో భవిష్యత్తులో మరిన్ని విజయాలను అకుంరార్పణ జరగనుందని అభిప్రాయపడ్డారు. ఇది భారత జాతి గర్వించదగ్గ విషయంగా రవిచంద్ర పేర్కొన్నారు. ఇస్రో శాస్త్రవేత్తలకు ఎంపీ శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు.

## ప్రాధాన్య పనులపై ప్రత్యేక దృష్టి పెట్టండి

**ప్రభుత్వ పథకాల అమలుపై చర్యలు తీసుకోండి**

**అధికారుల సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్**



**ఖమ్మం, ఆగస్టు 23, ప్రభాతవార్త ః**

ప్రాధాన్య పనులపై ప్రత్యేక దృష్టి పెట్టి త్వరితగతిన లక్ష్యం సాధించాలని జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ బుధవారం పేర్కొన్నారు. ఈ సందర్బంగా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో మున్సిపల్ కమీషనర్లతో గృహాలక్ష్మి, జీవో 59, లే అవుట్‌ల ప్రగతిపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ..... గృహాలక్ష్మి పథకానికి సంబంధించి సత్తుపల్లి మున్సిపల్ పరిధిలో 1090, మధిర మున్సిపల్ పరిధిలో 1327, వైరా మున్సిపల్ పరిదిలో 1351, దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. మున్సిపల్ కమీషనర్లు ధరఖాస్తుల్లో కనీసం 10శాతం సూపర్ చెక్ క్రింద స్వయంగా పరిశీలన చేయాలన్నారు. అర్మత గల ధరఖాస్తుల అన్‌లైన్ నమోదు ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. అర్హత గల ధరఖాస్తుల అన్‌లైన్ నమోదు ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. క్షేత్ర స్థాయిలో ఫోటోలు, జీపీఎస్ మ్యాపింగ్ చేయాలన్నారు. మున్సిపాలిటీల వారీగా లే అవుట్ ధరఖాస్తులు, ప్లాట్ల వివరాలు సమీక్షించారు. సెప్టెంబర్ కల్లా క్షేత్ర పరిశీలన పూర్తి చేయాలన్నారు. జీవో 59 క్రింద 2వ విడత డిమాండ్ నోటీసల జారీ పూర్తి చేయాలని మొదటి విడత డిమాండ్ వసూళ్ళపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. 2వ విడత డిమాండ్ విషయంలో దరఖాస్తుదారులకు ముదస్తుగా పూర్తి అవగాహన కల్పిస్తున్నందున డిమాండ్ మొత్తం వెంటనే చెల్లించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. మున్సిపాలిటీలకు కేటాయించిన వీఆరోవన, వీఆర్ఏలకు వార్డులు కేటాయించి వారికి విధులు అప్పగించాలన్నారు. ఈ సమిక్షలో సత్తుపల్లి, మధిర, వైరాల మున్సిపల్ కమీషనర్లు సుజాత, రమాదేవి, వెంకటేవ్వర్లు పాల్గొన్నారు.






## ఎల్ఎల్ఆర్ లైసెన్స్ పంపిణీ చేసిన మంత్రి పువ్వాడ

**-నేటి వరకు 4640 మందికి ఎల్ఎల్ఆర్ లైసెన్స్‌లు పంపిణీ**

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**

ఖమ్మం నియోజకవర్గంలో డ్రైవింగ్ లైసెన్స్ లేని వారికి పువ్వాడ ఫౌండేషన్ ఆధ్వర్యంలో లైసెన్స్ అందజేయడం విజయవంతంగా కొనసాగుతుంది. డ్రైవింగ్(ఎల్ఎల్ఆర్) లైసెన్స్‌ల పంపిణీ ప్రక్రియలో భాగంగా బుధవారం రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ పాల్గొని పంపిణీ చేశారు. డ్రైవింగ్ లైసెన్స్‌ల పంపిణీ ప్రక్రియ ఇంత పెద్ద ఎత్తున జరిగిన కార్యక్రమంలో ఈ లైసెన్స్ మేళా అని, ఇప్పటివరకు 4640 మందికి ఎల్ఎల్ఆర్ లైసెన్స్‌లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. రవాణా శాఖ ఆధ్వర్యంలో దాదాపు ఆరు నెలల పాటు ఇచ్చే లైసెన్స్‌లు కేవలం ఒక్క నెలలో నాలుగు వేలకు పైగా ఎల్ఎల్ఆర్ లైసెన్స్‌లు ఇవ్వగలిగామని అన్నారు. డ్రైవింగ్ లైసెన్స్‌లేని వారి కోసమే తాను స్వయంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. దాదాపు 10వేల మందికి ఉచితంగా డ్రైవింగ్ లైసెన్స్ మేళాను ఏర్పాటు చేసేందుకు ఈ మేళాను ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. జీవితం చాలా విలువైందని, దాన్ని చిన్న చిన్న తప్పిదాల వల్ల ప్రాణాలు పోగొట్టుకోవడం, ఇతరుల ప్రాణాలు తీయడం సరింది కాదని, కుటుంబంలో మన వారు కోల్పోతే ఆ బాధ పడే వారికే తెలుస్తుందని, తేలికపాటి జాగ్రత్తలు తీసుకుని ప్రాణాలను కాపాడుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ విజయ్‌కుమార్, ఆర్టీఓ తోట కిషన్‌రావు, జిల్లా ఆర్టీఏ మెంబర్ వల్లభనేని రామారావు, బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు, బత్తుల మురళి, కొల్లు పద్మ, అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

**-సెప్టెంబర్ మొదటి వారంలో జిల్లా కార్యవర్గ సమావేశం**

**-ఐజెయులో చేరనున్న 150 మంది జర్నలిస్టులు**

**-సిఎం అనాలోచిత వ్యాఖ్యల్ని ఖండిస్తున్నాం**

**-టియూడబ్ల్యూజే(ఐజేయు) రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.రాంనారాయణ**




**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**

ఖమ్మం నగరంలోలాగా ఉమ్మడి జిల్లాలోని అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్లు, ఇళ్లస్థలాలు ఇవ్వాలని టీయూడబ్ల్యూజే(ఐజేయు) రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.రాంనారాయణ డిమాండ్ చేశారు. ఖమ్మంలోని ప్రెస్‌క్లబ్‌లో బుధవారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. జర్నలిస్టుల పక్షనా నికరంగా నిలబడే ఐజేయులో ఇటీవల పలువురు సీనియర్ జర్నలిస్టులు చేరారని, వారందరికీ స్వాగతం పలుకుతున్నామని పేర్కొన్నారు. సెప్టెంబర్ మొదటి వారంలో జరిగే జిల్లా కార్యవర్గ విస్తృత స్థాయి సమావేశంలో సుమారు 150 మంది జర్నలిస్టులు చేరనున్నట్లు తెలిపారు. వారందరికీ స్వాగతం పలుకుతున్నావున్నారు. సంఘం ఏర్పడిన నాటి నుండి నేటి వరకు జర్నలిస్టుల సవుస్యలపై ఐజేయు పోరాడి పరిష్కరించిందన్నారు. ఖమ్మంలో ఇళ్లస్థలాలు ఇచ్చేందుకు కృషి చేసిన మంత్రి పువ్వాడకు ధన్యవాదాలు తెలిపారు. ఇదే విధంగా ఉమ్మడి జిల్లాలోని అర్హులైన వారందరికీ ఇళ్లస్థలాలు ఇవ్వాలని, ఇప్పటికే ఐజేయూ పోరాడిందని, రాబోయే కాలంలోనూ పోరాడుతుందని తెలిపారు. అన్ని నియోజకవర్గాల్లోనూ తమ సంఘం ప్రతినిధులు స్థానిక ఎంఎల్ఏలను కలిసి వినతిపత్రాలు ఇచ్చినట్లు తెలిపారు. అక్రిడేషన్లు, హెల్త్ కార్డులు తదితర సౌకర్యాలన్ని తమ సంఘం పోరాటంతోనే విలేకర్లకు అందాయన్నారు. ఖమ్మంలో ప్రెస్‌క్లబ్ నిర్మాణం తమ సంఘం కృషి ఫలితంగానే ఏర్పడిందన్నారు. విశాలమైన ప్రెస్‌క్లబ్ భవన నిర్మాణం కోసం రాబోయే కాలంలో ఐజేయు కృషి చేస్తుందన్నారు. ఈనెల 20న హైదరాబాద్‌లోని దేశోద్ధారక భవన్‌లో జరిగిన సమావేశంలో తెలంగాణ ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ ఏర్పాటైందని, ఈ సందర్భంగా వేసిన కన్వీనింగ్ కమిటీలో మన జిల్లా నుండి సీనియర్ జర్నలిస్టులు ఎన్.వెంకట్రావ్‌కు, ఖదీర్‌కు చోటు లభించిందని పేర్కొన్నారు. రాబోయే కాలంలో పూర్తి కమిటీని వేసేందుకు రాష్ట్ర కమిటీ సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు. జర్నలిస్టుల పట్ల సిఎం కేసీఆర్ చేసిన అనాలోచిత వ్యాఖ్యలను ఖండించారు. ఈ సందర్భంగా ఐజెయులో చేరిన సీనియర్ జర్నలిస్టులు ఖదీర్, నాగేందర్‌రెడ్డి, సాగర్, కెవి, యాకేష్, సంతోష్, పెంద్ర అంజయ్యలను అభినందించారు. అనంతరం హిందూ ఫోటోగ్రాఫర్ గోటు నాగేశ్వరరావుకు ఐజేయూ సభ్యత్వం అందించారు. ఈ కార్యక్రమంలో టియూడబ్ల్యూజే(ఐజేయు) జాతీయ కౌన్సిల్ సభ్యులు సామినేని మురారి, రాష్ట్ర నాయకులు నర్వనేని వెంకట్‌రావు, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వనం వెంకటేశ్వర్లు, ఏనుగు వెంకటేశ్వరరావు, ఎలక్ట్రానిక్ మీడియా జల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆవుల శ్రీనివాసరావు, కనకం సైదులు, యూనియన్ నగర కార్యదర్శి చెరుకుపల్లి శ్రీనివాసరావు, కోశాధికారి రాయుల బసవేశ్వరరావు, ప్రెస్‌క్లబ్ కార్యదర్శి కూరాకుల గోపి, కోశాధికారి నామా పురుషోత్తం, జిల్లా నాయకులు జనార్ధనాచారి, వేణు, మధులత, మేడి రమేష్, పి.స్వతనారాయణ, కళ్యాణ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

## రెజొనెన్స్ శ్రీనగర్‌లో చంద్రయాన్-3 విజయోత్సవ వేడుకలు

**ఖమ్మం విద్యావిభాగం, ఆగస్టు 23, ప్రభాతవార్త ః**



చంద్రయాన్63 విజయం ద్వారా ప్రపంచ దేశాల ముందు భారత్ తలెత్తుకొని నిలబడిందని ప్రపంచంలోనే చంద్రుని యొక్క దక్షణ దృవంపై కాలు మోపిన మొదటి దేశంగా బారత్ చరిత్ర సృష్టించి అమెరిక, రష్యా, చైనా లాంటి అగ్రదేశాలకు దీటుగా ప్రయోగాన్ని విజయవంతంగా పూర్తి చేసిందని పాఠశాల డైరెక్టర్స్ కొండా శ్రీధర్‌రావు, కొండా కృష్ణవేణి పేర్కొన్నారు. చంద్రయాన్-3 ప్రయోగం సక్సెస్ కావడంతో పాఠవాలలో విద్యార్థులు సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్బంగా డైరెక్టర్‌లు మాట్లాడుతూ.... వందలాది మంది సైంటిస్టుల కృషి ఫలితంగా 140కోట్ల ప్రజల ఆకాంక్షలు నెరవేరిన క్షణాలను రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్ విద్యార్థులకు విక్రం ల్యాండర్ చంద్రుని యొక్క దక్షణ దృవంపై కాలు మోపిన ఉత్కంఠ క్షణాలను మరువేలనిదని అన్నారు. దేశాభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న శాస్త్రవేత్తలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఎం ప్రసన్నరావు, బోధన, బోధనేతర సిబ్బంధి, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎస్‌బిఐటీ కళాశాలను సందర్శించిన ఎంపీ ఆర్ కృష్ణయ్య

**ఖమ్మం విద్యావిభాగం, ఆగస్టు 23, ప్రభాతవార్త ః**

ఖమ్మం ఎస్‌బిఐటీ కళాశాలను ఎంపీఆర్ కృష్ణయ్య బుధవారం సందర్శించారు. ఈ సందర్బంగా చైర్మన్ గుండాల కృష్ణ ఆయనను ఘనంగా సత్కరించారు. అనంతరం వారు పలు అంశాలపై చర్చింఆరు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా॥ జి రాజ్‌కుమార్, అకాడమిక్ డైరెక్టర్లు డా॥ ఎవీవీ శివప్రసాద్, డా॥ సుభాష్‌చందర్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పిండిప్రోలు రామ్మూర్తిలతో పాటు పలువురు అధ్యాపకులు పాల్గొన్నారు.






## సింగరేణి సంస్థ డైరెక్టర్(ఈఅండ్ఎం)ను కలిసిన టీబీజీకేఎస్ నాయకులు

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 23 :



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలోని పలు రకాల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఏరియా టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షులు వి.ప్రభాకర్‌రావు ఆధ్వర్యంలో బుధవారం ఏరియాకు విచ్చేసిన సింగరేణి సంస్థ డైరెక్టర్(ఈఅండ్ఎం) డి.సత్యనారాయణరావును కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ బ్రాంచి నాయకులు అబ్దుల్ రావూఫ్, వీరభద్రయ్య, శివాజీ, వెంకటేశ్వరరెడ్డి, వర్మ, అశోక్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## కొత్త గనులు ప్రారంభించాలి

**-ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో నిరసన ఆందోళన**

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 23 :



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో కొత్త గనులు ప్రారంభించాలని, సింగరేణి పర్మినెంట్, కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో బుధవారం నల్లబ్యాడ్జీలు ధరించి కార్మికులు విధులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్డీ నాసర్ పాషా, ఎం.నాగేశ్వరరావు, మంగిలాల్, రవి, సంతోష్, నాగార్జున, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## వలస ఆదివాసీ గ్రామంలో హెల్త్ క్యాంపు

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 23 :



మణుగూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని వలస ఆదివాసీ గిరిజన గ్రామం పెద్దిపల్లిలో హెల్త్ క్యాంపు నిర్వహించారు. తొలుత గ్రామంలో దోమల మందు పిచికారి చేసి అనంతరం గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. పరిసరాల పరిశుభ్రతపై డాక్టర్ శివకుమార్ అవగాహన కల్పించారు. వైద్య సిబ్బంది రాంప్రసాద్, రవి, రోజా తదితరులు పాల్గొన్నారు.

## భారసాల కార్యక్రమంలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన రేగా

కరకగూడెం,ప్రభాతవార్త:



కరకగూడెం గ్రామానికి చెందిన తన వ్యక్తిగత పిఎ మహేశ్వరం సాయినాథ్ మేనల్లుడు జైశ్విత్ బారసాల కార్యక్రమానికి బుధవారం హాజరై అక్షింతలు వేసి ఆశీర్వదించిన ప్రభుత్వ విప్,పినపాక శాసన సభ్యులు రేగా కాంతారావు కరకగూడెం బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లో 200కుటుంబాలు చేరిక

అశ్వాపురం,ఆగస్టు23,ప్రభాతవార్త.

మండలంలోని పలుపంచాయతీల నుండి మంగళవారం రాత్రి వివిధ పార్టీలకుచెందిన 200కుటుంబాలు బీఆర్ఎస్ పార్టీలో చేరాయి. మణుగూరులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వవిప్, పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావు వారికి పారీట కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా రేగా మాట్లాడుతూ రాష్ట్రంలో కేసీఆర్ అమలుచేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని, పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని తెలిపారు. రాష్ట్రంలోని అన్నివర్గాల ప్రజలకు సంక్షేమపథకాలు చేరుతున్నాయని, ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమపథకాలే బీఆర్ఎస్‌ను మూడోసారి గద్దెను ఎక్కిస్తాయని అన్నారు. ఈ




కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్, వైస్‌ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం, నెల్లిపాకబంజర సర్పంచ్ గొర్రెముచ్చు ,ఏనుగుల వెంకటేశ్వరారావు, గద్దల రామకృష్ణ, గొర్రెముచ్చు వెంకటరమణ, తదితరులు వెంకటరమణ, నాయకులు దైద నారాయణరెడ్డి, సూదిరెడ్డి గోపాలకృష్ణారెడ్డి, గజ్జెల లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

## డిసిసిబి జాయింట్ రిజిస్ట్రార్‌కు ఘనసన్మానం



అశ్వాపురం,ఆగస్టు23,ప్రభాతవార్త.

నెల్లిపాక ప్రాథమిక వ్యవసాయ సహకారసంఘంలో 2018వ సంవత్సరంలో మల్టీపర్పస్ రుణాలు పొంది 71నోటీసు జారీ చేయబడిన 42మంది సభ్యులతో బుధవారం మొండికుంటలోని సంఘం కార్యాలయంలో ఉమ్మడి ఖమ్మం డిసిసిబి జాయింట్ రిజిస్ట్రార్ ఎ వెంకటేశ్వర్లు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మల్టీపర్పస్ రుణాలు పొందిన సభ్యులు ఎట్టిపరిస్థితిలోనూ బకాయిలు చెల్లించాల్సిందేనని, సంఘం ఇచ్చిన గడువులోగా చెల్లించని సభ్యులు పెట్టిన ఆస్తులపై జప్తులు జరుగుతాయని తెలిపారు. ఈ సందర్భంగా తాము చెల్లించిన నగదుకు సంఘం సిబ్బంది రశీదులు ఇచ్చారేగాని లెడ్జర్‌లో నమోదు చేయలేదని జాయింట్ రిజిస్ట్రార్ దృష్టికి తీసుకొచ్చారు. సంఘంలో 51విచారణ జరిగినపుడు ఈ విషయాన్ని ఎందుకు ప్రస్తావించలేదని ఆయన అడిగారు. రశీలున్నాయన్న భరోసాతో వున్నట్లు సభ్యులు తెలిపారు. ఉమ్మడి ఖమ్మం డిసిసిబి ఒఎస్‌డీఆర్‌గా విధులు నిర్వర్తించి జాయింట్ రిజిస్ట్రార్‌గా పదోన్నతిపొందిన ఎ వెంకటేశ్వర్లును నెల్లిపాక ప్రాథమిక వ్యవసాయ సహకారసంఘం అధ్యక్షులు తుక్కాని మధుసూదన్‌రెడ్డి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘం సీఈఓ వెంకట్, సిబ్బంది నాగేశ్వరరావు, సురేష్, సభ్యులు పాల్గొన్నారు.

## నష్టం చేసే అధికారులపై చర్యలు తీసుకోవాలి

**-మణుగూరు ఏరియా ఐఎన్‌టీయూసీ బ్రాంచి వైస్ ప్రసిడెంట్ వెలగపల్లి జాన్**

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 23 :

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో కొంత మంది అధికారులు కాంట్రాక్టర్లతో మిలాఖత్ అయ్యి సంస్థకు నష్టం చేస్తున్నారని వారిపై వెంటనే విజిలెన్స్ ఎంక్వైరీ చేసి తగ్గిన చర్యలు తీసుకోవాలని ఏరియా ఎన్‌టీయూసీ వైస్ ప్రసిడెంట్ వెలగపల్లి జాన్ అన్నారు. ఆయన బుధవారం మణుగూరు ఏరియా పీవీ కాలనీలోని ఎన్‌టీయూసీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. సింగరేణి సంస్థ బాగుండాలని ఎంతో కష్టపడి అధిక ఉత్పత్తి, ట్రాన్స్‌పోర్టులో ఏరియా అధికారులు,



ఉద్యోగులు కీలక పాత్ర పోషిస్తుంటే కొంత మంది అధికారుల కారణంగా ఏరియాకు చెడ్డ పేరు వస్తుందన్నారు. మణుగూరు ఏరియాలో జరుగుతున్న ప్రతి ఘటనపై ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని సంస్థకు మేలు చేసే అధికారులు ఎవరో, నష్టం చేసే అధికారులు ఎవరో ఉన్నతాధికారులు పరిశీలించాలన్నారు. ఇటీవల ఏరియా వర్కుషాపులో జరిగిన రిటైర్మెంట్ ఫంక్షన్‌లో ఏ అధికారి వెనకాల ఉండి నడిపించారో యాజమాన్యం తెలుసుకోవాలన్నారు. ఐఎన్‌టీయూసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రేగా విష్ణు మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆద్వర్యంలో బియ్యం పంపిణీ

కరకగూడెం,ప్రభాతవార్త:

రేగా విష్ణు మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆద్వర్యంలో కరకగూడెం మండలం సమత్ భట్టుపల్లి గ్రామం కుర్ణపల్లి గ్రామంలోని ప్రభుత్వ విప్, పినపాక శాసన సభ్యులు రేగా కాంతారావు, చేతుల మీదుగా బుధవారం మెంతిని సాగర్, షేక్ మొహమ్మద్ కుటుంబాలకు 50 కేజీల బియ్యం బస్తాలను ట్రస్ట్ సభ్యులు



పార్టీ ముఖ్య నాయకులతో కలిసి పంపిణీ చేశారు.

## దోమల నివారణకు ప్రత్యేక చర్యలు

అశ్వాపురం,ఆగస్టు23,ప్రభాతవార్త.



దోమల నివారణకు మండల ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి డాక్టర్ సంకీర్తన నేతృత్వంలో బుధవారం ప్రత్యేక చర్యలు చేపట్టారు. నీటిగుంతలలో, చిన్నచిన్న చెరువులలో లార్వాను తినే గంబూషియా చేపలను వదిలారు. చింతిర్యాలకాలనీ, మిట్టగూడెం, గోపాలపురం గ్రామాలలో పైరాత్రం స్ప్రేస్ పిచికారి చేయించారు. రాపిడ్ ఫీవర్‌సర్వే నిర్వహించారు. జ్వరంతో బాధ పడుతున్న వారి రక్తనమూనాలను సేకరించి ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి పంపించి రిపోర్టుల ఆధారంగా వైద్యాధికారి సంకీర్తన సూచనలమేరకు మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ ప్రజలు కాచి చల్లార్చిన నీటిని తాగాలని, పరిసరాలను పరిశుభ్రంగా వుంచుకోవాలని, జ్వరం వచ్చునవారు వెంటనే ఆరోగ్యకేంద్రానికి రావాలని తెలిపారు. డ్రై డే కార్యక్రమాలు చేపట్టారు. మిట్టగూడెం సర్పంచ్ పర్శిక రాజమ్మ, ఎంఎల్‌హెచ్‌పి మౌన్య, హెల్త్ అసిస్టెంట్ రాజేష్, కిరణ్ ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## నల్లబ్యాడ్జీలతో నిరసన

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 23 :

మణుగూరు మండల కేంద్రంలో 8వ రోజు బుధవారం సెకండ్ ఏఎన్ఎంలు నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ దీక్షకు కాంగ్రెస్, సీపీఐ, న్యూడెమోక్రసీ, ఐఎఫ్‌టీయూ, సీపీఎం పార్టీల నాయకులు మద్దతు తెలిపారు. సెకండ్ ఏఎన్ఎంలు గత 8 రోజులుగా ఆందోళన నిర్వహిస్తున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ఏఎన్ఎంలను వెంటనే పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. దనసరి సూర్యం, ఆర్.లక్ష్మీనారాయణ, ఆర్.మధుసూధన్‌రెడ్డి, సర్వర్, వీరయ్య, గౌస్‌పాషా, ఇందిరా, సుమలత, సుజాత, రాధ, సంధ్య, పార్వతి, శాంతకుమారి, ఈశ్వరరాణి తదితరులు పాల్గొన్నారు.



# బొగ్గు లోడింగ్‌లో స్థానిక లారీలకు ప్రాధాన్యత కల్పించాలి



**టేకులపల్లి, ప్రభాతవార్త:** మండలంలోని కోయగూడెం ఉపరితల గనిలోస్థానిక బాడీ లారీ బండ్లకు బొగ్గు లోడింగ్ అవకాశం కల్పించాలని స్థానిక లారీ ఓనర్లు కోరారు. ఈ సందర్భంగా లారీ ఓనర్స్ బుధవారం మాట్లాడారు. గత మూడు నెలలుగా ఒక్క ట్రిప్పు అవకాశం కూడా కల్పించడం లేదని, లారీ ఫైనాన్స్‌కిస్తాలు కూడా కట్టలేని పరిస్థితి ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో టేకులపల్లి మండలంలో దాదాపు 40 బాడీ లారీలు ఉండేవని అవి కాస్త 14కు చేరాయన్నారు. ఇల్లందుకు చెందిన 130 లారీలకు బొగ్గు లోడింగ్ అవకాశం కల్పించడంలో స్థానిక లారీలకు ప్రాధాన్యత తగ్గుతుందని దీంతో బొగ్గు లోడింగ్ అధిక ట్రిప్పులు వేయలేకపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇల్లందుకు చెందిన లారీ ఓనర్స్ ఆసోసియేషన్ అద్యక్షుడు యలమద్ది రవి బెదిరింపులకు పాల్పడుతున్నాడన్నారు. వారి మాట వినకుంటే బోడు పోలీస్ స్టేషన్‌కి పిలిపిస్తున్నాడని,లారీ కిస్తీలు కట్టలేని పరిస్థితి ఉందని లారీ ఓనర్స్ కుంటుంబ సభ్యులతో కలసి తమచావే శరణ్యమని ఆవేదన వ్యక్తం చేశారు. ఇల్లందు లారీలతోపాటు టేకులపల్లిలో ఉన్న స్థానిక లారీలకు అవకాశం కల్పించాలని కోరారు.లారీ ఓనర్స్ తోటకూరి నాగరాజు, భూషణం, జంగం మురళి, యదలపల్లి రాంబాబు, సతీష్, బి. శ్రీను, ఇస్లావత్ గణేష్, కొప్పుల కస్తూరి, మహిళలు పాల్గొన్నారు.

# సులానగర్ ప్రాథమిక ఆరోగ్య కేందాన్ని సందర్శించిన సమీర్ కూనవర్



**టేకులపల్లి, ప్రభాతవార్త:** సులానగర్ ప్రాథమిక ఆరోగ్యం కేంద్రంను బిజెపి ఎమ్మెల్యే ప్రవాస్ యోజన కార్యక్రమంలో భాగంగా మహారాష్ట్ర నుండి ఇల్లందు నియోజవక వర్గంకు విచ్చేసిన మహారాష్ట్ర డిప్యూటి స్పికర్ సమీర్ కూనవార్ సందర్శించారు. పిహెచ్‌సిలో అమలు అవుతున్న పథకాలను పరిశీలించారు. కేంద్ర పథకాలను కెసిఆర్ ప్రభుత్వం స్వంత పథకాలుగా పేరు మార్చి రాష్ట్ర ప్రభుత్వ పథకంగా చెపుకుంటున్నాడని, సమీర్ కునావర్ తెలిపారు. పిహెచ్‌సిలో పనిచేసునతన్న ఆశ వర్కర్స్‌లకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వడం లేదన్నారు.ఆనంతరం బుత్ కమిటీ అధ్యక్షులు, శక్తి కేంద్ర ఇంచార్జ్‌లతో సమావేశం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు ఆవాస్ యోజన, ఇస్మాన్ భారత్ , స్వచ్ఛ భారత్ , పీఎం కిసాన్ , ఫసల్ భీమా పథకాలను ప్రజలకు తెలియాజేయాలని సూచించారు. ప్రజలు బిజేపి వైపు చూస్తున్నారన్నారు. రాబోయేది బిజేపి ప్రభుత్వం అని అన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ బాలాగని గోపి కృష్ణ, మాజి ఎమ్మెల్యే ఊకె అబ్బయ్య, టేకులపల్లి మండల అద్యక్షుడు ధరావత్ బాలాజీనాయక్, టీచర్స్ సెల్ జిల్లా కన్వీనర్ వి. హతిరాంనాయక్,మైనార్టీ మోర్చా రాష్ట్ర నాయకులు విమల్‌కుమార్, బోడ పూణ్యనాయక్, రాంచందర్‌నాయక్, రమేష్, సురేందర్, శివకుమార్, రజిత్‌కోరి, నాయకులు రమేష్, బానోత్ రాజు, బోడ సురేష్, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

-

# సీఎం సహాయనిధి చెక్కు అందజేత



**టేకులపల్లి, ప్రభాతవార్త:** మండలంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే హరిప్రియనాయక్ ఆదేశాల మేరకు సీఎం సహయనిధి చెక్కులను బిఆర్ఎస్ మండల నాయకులు లబ్ధిదారులకు బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా మండల నాయకులు మాట్లాడారు. పేద ప్రజలకు సీఎం సహాయనిధి ఎంతో ఉపయోగకరమైన పేద ప్రజలు వైద్యం కోసం ఖర్చు పెట్టిన డబ్బులను సీఎం సహాయనిధి ద్వారా 50శాతం డబ్బుల రూపంలో లబ్ధిదారులకు అందజేయడం జరుగుతుందని అన్నారు.

కరోనా కష్ట సమయంలో కూడా పేద ప్రజలకు అండగా నిలిచిన ఏకైక ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసీఆర్ అని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ అద్యక్షులు వరప్రసాద్, ప్రధాన కార్యదర్శి బోడ బాలునాయక్, నాయకులు బర్మావత్ శివకృష్ణ, కాగితాల వెంకటరమణచారి, కుమ్మరి కిరణ్, లావుడ్యా నరేష్ నాయక్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత : ఎఈ రమేశ్

**గుండాల, ఆగస్టు 23 ప్రభాతవార్త :** నేడు మండలంలో విద్యుత్ సరఫరాను నిలిపి వేస్తున్నట్లు విద్యుత్‌శాఖ ఎఈ రమేశ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నాం 1 గంట వరకు గుండాల, ఆళ్ళపల్లి మండలాల్లో విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు తెలిపారు.

బూడిదంపాడులోని 220 కెవి సబ్‌స్టేషన్ మరమ్మత్తులు ఉండటం వలన ఈ అంతంరాయం కలుగుతుందని వినియోగదార్లు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని కోరారు.

# కోయగూడెం ఏరియాలో పర్యటించిన డైరెక్టర్



**టేకులపల్లి, ప్రభాతవార్త:** సింగరేణి సంస్థ డైరెక్టర్ (ప్రాజెక్ట్ ప్లానింగ్) జి. వెంకటేశ్వరరెడినడ బుధవారం ఇల్లందు ఏరియాలోని జెకె, కోయగూడెం ఉపరితల గనులలో పర్యటించారు. ఓసి పని స్థలాలను సందర్శించి అక్కడ జరుగుతున్న పనులను పరిశీలించారు. రోజు వారి బొగ్గు ఉత్పత్తి, రవాణా, ఓబి బ్లాస్టింగ్, లోడింగ్ పనులను జీఎం జాన్ ఆనంద్‌ను అడిగి తెలుసు కున్నారు. ఆనంతరం డైరెక్టర్ పిపి జి. వెంకటేశ్వరెడ్డి మాట్లాడారు. బొగ్గు ఉత్పత్తి ,రవాణా రోజు వారి లక్ష్యాలను ఆధికమించాలని వర్షాకాలంలో బొగ్గు ఉత్పత్తి, రవాణాకు ఎటువంటి ఆటంకములు కలుగ కుండా ముందస్తు జాగ్రతలు తీసుకోవాలని, రక్షణతో కూడిన ఉత్పత్తి తీయాలని సంస్థ నిర్ధేశించిన వార్షిక లక్ష్యాలను అధికమించాలని అన్నారు. ఆనంతరం ఏరియా సిహెచ్‌పి నందు నూతనంగా ఏర్పాటు చేయనున్న ప్రివేబిన్‌కు అనుకూలమైన స్థలాన్ని పరిశీలించి కాంట్రాక్టుకు తగు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఏరియా జీయం జాన్ ఆనంద్, ఎస్ఓటు జీయం మల్లారపు మల్లయ్య, ఏరియా సెప్టీ ఆఫిసర్ పి. శ్రీనివాసు, ప్రాజెక్టు ఆఫిసర్స్ ప్రహ్లాద్, బొల్లం వెంకటేశ్వర్లు, ప్రాజెక్టు ఇంజనీర్స్ శివశంకర్, చిన్నయ్య, మేనేజర్స్ పూర్ణ చందర్,సౌరబ్ సుమన్ పాల్గొన్నారు.

## 29న చలో హైదరాబాద్‌ను విజయవంతం చేయండి

**గుండాల, ఆగస్టు 23 ప్రభాతవార్త :** ఈ నెల 29న ఐఎఫ్‌టియు ఆధ్వర్యంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విదానాలపై చేపట్టిన ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఐఎఫ్‌టియు జిల్లా ప్రదాన కార్యదర్శి కొక్కు సారంగపాణి అన్నారు. మండల కేంద్రంలో బుధవారం పోష్టర్‌లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బిజేపీ ప్రభుత్వం అదికారంలోకి వచ్చాక ప్రధానమంత్రి నరేంద్రమోడీ 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడులుగా కుదంఇచి కార్మికుల హక్కులను కాలరాస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మివేయడం సరైంది కాదని అసహనం వ్యక్తం చేసారు. రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం కార్మికులకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో విఫలమయ్యారని విమర్శించారు. కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేస్తానని ఇచ్చిన మాటను నిలబెట్టుకోలేదని అన్నారు. హమాలి, మోటార్‌వెమికిల్ కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. కార్మిక సమస్యల పరిష్కారానికి హైదరాబాద్‌లో ఈ నెల 29న జరిగే ప్రదర్షన, ధర్నాకు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎ రమేశ్, వై వెంకన్న, పుష్పరాజు, కిరణ్, శ్రవన్, ధనరాజ్, సంధ్యారాణి, సమ్మయ్య పాల్గొన్నారు.




# పద్మశాలి శంఖారావం పత్రిక ఆవిష్కరణ



**టేకులపల్లి, ప్రభాతవార్త:** సెప్టెంబర్ 3న హైద్రాబాద్‌లో సరూర్ నగర్ కొండ లక్ష్మణ్ బాపూజి ప్రాంగణంలో అఖిలభారత పద్మశాలి సంఘం, తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం ఆద్వర్యంలో నిర్వహించనున్న పద్మశాలి శంఖారావాన్ని విజయవంతం చేయాలని టేకులపల్లి మండల పద్మశాలి సంఘం అద్యక్షుడు సింగం చినరాజేశ్వరావు బుధవారం పద్మశాలి శంఖారావం గోడ పత్రికను ఆవిష్కరించారు. ఎన్నో సంవత్సరాలుగా పద్మశాలిలను ఓటు బ్యాంకు రాజకీయాల కోసమే నాయకులు వాడుకుంటున్నారని, పద్మశాలిలు ఐక్యత చాటుతూ రాజకీయంగా ఎదగాలని కోరారు. కార్యక్రమంలో ఉపాద్యాక్షులు వాసాల తిరుపతి, గౌరవ అద్యక్షులు పసునూతి లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శి కొండ బత్తుల నాగేశ్వరావు, ప్రచార కార్యదర్శి చంద్రమౌళి, కందకట్ల సదానందం, గుండా నరసింహరావు, కుర్రు సారయ్య, రామకృష్ణ అరకాల రాజేవ్వరరావు, ధను, శ్యాం, నరసయ్య, గురుమూర్తి తదితులు పాల్గొన్నారు.

## ఇల్లందు అభ్యర్థి కోసం పోరిక సాయి శంకర్ దరఖాస్తు



**టేకులపల్లి, ప్రభాతవార్త:** హైద్రాబాద్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో (గాంధీ భవన్)లో ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యాక్షులు పోరిక సాయిశంకర్‌నాయక్ ధరఖాస్తు చేసినట్లు తెలిపారు. ఫారాలను ధరఖాస్తులో ఉన్న హామీ పత్రాలపై సంతకం చేసి ఎస్టీ రిజర్వేషన్ అభ్యర్థులకు నిర్ధేశించినటువంటి 25వేల డిడిని ఫారంతో జత చేసి నియోజకవర్గ నాయకులతో కలసి అందజేసినట్లు బుధవారం తెలిపారు. ఆయన వెంట మాజి కేంద్ర మంత్రి వర్యులు పోరిక బలరాంనాయక్, ఇల్లందు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అద్యక్షులు ఇస్లావత్ సాయికృష్ణ, పట్టణ యూత్ కాంగ్రెస్ అద్యక్షులు సుమిత్ కోరి తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యే హరిప్రియను కలసిన నేషన్ హైవే బాధితులు



**టేకులపల్లి, ప్రభాతవార్త:** నేషనల్ హైవే 930పి విస్తరణతో భారీ నష్టం కలిగే అవకాశం ఉందని టేకులపల్లి మండల కేంద్రంలోని వై జంక్షన్ బాధితులు, సులానగర్ గ్రామానికి చెందిని టోల్గెట్ బాధితులు బుధవారం ఇల్లందు శాసనసభ్యురాలు బానోత్ హరిప్రియనాయక్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బాధితులంతా తమకు అండగా ఉండాలని ఎమ్మెల్యేకి విజ్ఞపినత చేశారు.

## ప్రపంచం చూపు భారతదేశం వైపు:ఎంపిపి

*అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 23 ప్రభాతవార్త:*
కోట్లాది భారతీయులతో పాటు యావత్ ప్రపంచం ఎంతో ఉత్కంఠంగా ఎదురుచూసిన క్షణం చంద్రయాన్–3 వ్యోమనౌక చంద్రుడి దక్షిణ ధృవంపై అడుగుపెట్టి చరిత్ర సృష్టించిందని ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి పేర్కొన్నారు. త్రివర్ణపతాకం రెపరెపలాడిన వేళ మనం ఎంతో గర్వించదగ్గ విషయమని అన్నారు. చంద్రయాన్ విజయవంతానికి కష్టపడిన శాస్త్రవేత్తలకు, ఇందుకు కృషి చేసిన వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఎమ్మెల్యేను కలిసిన గుమ్మడవల్లి నాయకులు



*అశ్వారావుపేట అర్బన్, ఆగస్టు 23 ప్రభాతవార్త:*
మండల పరిధిలోని గుమ్మడవల్లి బిఆర్ఎస్ నాయకులు బుధవారం స్థానిక ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావును ఆయన స్వగ్రామం తాటిసుబ్బన్నగూడెంలో కలిశారు. త్వరలో జరగబోయే శాసనసభ ఎన్నికల కోసం బిఆర్ఎస్ పార్టీ నుండి టికెట్ దక్కించుకున్న మెచ్చాను కలుసుకొని శుభాకాంక్షలు తెలిపి స్వీట్లు తినిపించారు. ఈ కార్యక్రమంలో పుట్టా సత్యం, చిమడబోయిన వెంకటేశ్వరావు, చిన్న వెంకటేశ్వరావు, శ్రీనివాసరావు, షేక్ అమీర్, దేరంగుల వెంకన్న, సత్యనారాయణ, ముత్యాలరావు, గిరి, గండికోట వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

## జీవ వనరుల కేంద్రం ప్రారంభించిన నాబార్డ్ సిజిఎం



*అశ్వారావుపేట అర్బన్, ఆగస్టు 23 ప్రభాతవార్త:*
మండల పరిధిలోని పండువారిగూడెం గ్రామంలో నాబార్డు నిధులతో నిర్మించిన జీవ వనరుల కేంద్రాన్ని నాబార్డు సిజిఎం చింతల సుశీల బుధవారం ప్రారంభించారు. సేంద్రీయ సాగు ఆరోగ్య వంతమైన వ్యవసాయం అని కావున సేంద్రీయ వ్యవసాయం దిశగా రైతులు ఆలోచన చేయాలన్నారు. ప్రతీరైతు ఈ సాగువైపు మారిపోతే అశ్వారావుపేట ఐశ్వర్యపేటగా మారుతుందని అన్నారు. ప్రతీ రైతు ఒక వైద్యునిగా మారి భూమికి పోషకాలు అందించి ఆరోగ్యవంతమైన నేలగా మార్చాలని సూచించారు. నేలను కాపాడుకుంటే ముందు తరాల పిల్లల భవిష్యత్ మంచిగా ఉంటుందన్నారు. అనంతరం గవర్నర్ దత్తత గ్రామమైన గోగులపూడి కొండరెడ్లకు పిండిమిల్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిజిఎం శ్వేతసింగ్, నాబార్డు అదికారి సుజిత్ కుమార్, వ్యవసాయ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ వెంకన్న, రెడ్డి ప్రియ, వాసన్ ప్రతినిధి సతీష్ కుమార్, దార ప్రసాద్, మల్లయ్య, దుర్గారావు పాల్గొన్నారు.

## నేడు పెంచిన ఆసరా పింఛన్ల పంపిణీ

*అశ్వారావుపేట అర్బన్, ఆగస్టు 23 ప్రభాతవార్త:*
స్థానిక ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు చేతుల మీదుగా రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ దివ్యాంగులకు పెంచిన ఆసరా పింఛన్ కాపీలను లబ్దిదారులకు పంపిణీ చేయడం జరుగుతుందని ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి పేర్కొన్నారు. గురువారం స్థానిక గిరిజన భవన్‌లో నియోజకవర్గంలోని ఐదు మండలాలకు చెందిన లబ్ధిదారులకు పింఛను రూ.3,016 నుండి రూ.4,016కు పెంచిన కాపీని లబ్దిదారులకు అందజేసి లాంచనంగా ప్రారంభించనున్నారు. అదే విధంగా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను లబ్దిదారులకు అందజేయనున్నారని కావున నాయకులు, ప్రజాప్రతినిధులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

*కామేపల్లి, ఆగస్టు 23, ప్రభాతవార్త :*
మండలంలో గురువారం ఉదయం 7గంటల నుండి 11గంటల వరకు ఇల్లందు నుండి వచ్చే 33కేవి లైన్ మరమ్మత్తులు కారణంగా విద్యుత్ సరఫరా నిలిపి వేస్తామని కొత్త లింగాల ట్రాన్స్‌కో ఏఈ ఎన్ శ్రీనివాసులు తెలిపారు. కామేపల్లి సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న కామేపల్లి ఊట్కూర్, జోగ్గూడెం, తాళ్ళగూడెం, కిష్టాపురం, హరిచంద్రపురం, శ్రీరామ్‌నగర్ తండా, టేకులతండా, మర్రిగూడెం, గ్రామాలలో ఇండ్లకు, వ్యవసాయ బావుల కరెంటు సరఫరా నిలుపుదల చేయడం జరుగుతుందన్నారు.

## వృత్తిలో భేష్ - ప్రవృత్తిలో నైస్

### - సమాజ సేవలో తనదైన ముద్ర

### - పలువురికి ఆదర్శంగా ఎస్సై షాహిన



*అన్నపురెడ్డిపల్లి, ఆగస్టు 23, ప్రభాతవార్త*
పోలీస్ అంటే తప్పు చేసిన వారిని శిక్షించటమే కాదు, బాదితులను రక్షించటం కూడా అని రుజువు చేస్తున్నారు మండల ఎస్సై షాహిన. మహిళా అధికారి అయి ఉండి తన బాద్యతను నెరవేరుస్తూ, నేరాల అదుపుకు కృషి చేస్తూ,నేరస్తుల వెనుక ఎంతటి వారున్నా తప్పించుకోకుండా కేసులు నమోదు చేస్తున్నారు. కుటుంబ కలహాలలో సాధ్యమైనంతవరకు కౌన్సిలింగ్‌ల ద్వారా కుటుంబాలు రోడ్డున పడకుండా కాపాడుతున్నారు. అంతే కాకుండా సమాజ సేవలో ముందుంటూ మండలంలో జరిగే ప్రతి కార్యక్రమాలకు హాజరవుతూ ప్రోత్సహిస్తున్నారు. విద్యాలయాలలోని విద్యార్థినీ,విద్యార్థులకు సమాజంలోని పరిస్థితులను ఎదుర్కొనేందుకు పలు అంశాలపై అవగాహన కల్పిస్తున్నారు. ఇటీవలమండలంలో మతి స్థిమితం లేకుండా తిరుగున్న వ్యక్తిని ఖమ్మం లోని అన్నం సేవాఫౌండేషన్ చేర్పించటమే కాకుండా అతని పరిస్థితులపై ఆరా తీస్తున్నారు. నేడు మండల పరిధిలోని తొట్టిపంపు గ్రామంలో విద్యుత్ సౌకర్యం కూడా లేకుండా చిన్న పాకలో ఉంటున్న పేద కుటుంబ దీన స్థితిని చూసి విద్యుత్ సరఫరాతో పాటు, సీలింగ్ ఫ్యాన్ ను అందించారు. ఫ్రెండ్లీ పోలీసింగ్‌తో ప్రజలలో మమేకమై మండలంలో ఏ మూల ఏ నేరం జరిగినా వెంటనేస్పందిస్తూ అందరి మన్ననలు అందుకుంటున్నారు.

## భారతావని గర్వించదగ్గ విషయం

*కొత్తగూడెం, ఆగస్టు 23 - ప్రభాతవార్త:*



చంద్రయాన్3 విజయవంతం కావడం భారతదేశ ఖ్యాతిని ప్రపంచ దేశాలకు చాటి చెప్పిందని, ఇది భారతీయులందరూ గర్వించదగ్గ విషయమని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా అన్నారు. చంద్రయాన్ 3 అద్భుతమైన సక్సెస్ సాధించడంపై ఆయన స్పందిస్తూ దేశం కోసం ఇస్రో శాస్త్రవేత్తలు స్ఫూర్తిదాయక కార్యం సాధించారని కొనియాడారు. రాబోయే రోజుల్లో మరిన్ని శాస్త్రీయ మిషన్లకు ఇది మార్గం సుగమం చేస్తుందని పేర్కొన్నారు. ఈ ప్రయోగం చేసేందుకు అహర్నిశలు శ్రమించిన ఇస్రో శాస్త్రవేత్తలకు, అధికారులకు ఈ సందర్భంగా ఆయన అభినందనలు తెలిపారు.

## ఛలో హైదరాబాద్‌ను విజయవంతం చేయండి



*ఇల్లెందు రూరల్, ఆగస్టు 23 - ప్రభాతవార్త:*
ఈ నెల 29వ తేదీన చేపట్టిన ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఇఫ్టూ ప్రదర్శన, ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఇల్లెందు మండలంలోని పోలవరం గ్రామంలో ఇఫ్టూ ఆధ్వర్యంలో పోస్టర్ల ఆవిష్కరణ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం కార్మికుల వ్యతిరేకత వైఖరిని నిరసిస్తూ ఛలో హైదరాబాద్ 29న ప్రదర్శన ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించబోతున్నామని పోస్టర్ల ఆవిష్కరణ చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కొక్కు సారంగపాణి మాట్లాడుతూ... కార్మికుల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వారి సమస్యలను పరిష్కరించాలంటూ కార్మికులకు కావాల్సినటువంటి సదుపాయాలను వారి డిమాండ్లను వెంటనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌని నాగేశ్వరరావు, వెంకన్న, వీరన్న, రవి, రమేష్, బండారు సత్యనారాయణ పాల్గొన్నారు.




## మంత్రి పువ్వాడకు, తెల్లం వెంకట్రావుకు శుభాకాంక్షలు తెలిపిన జోగేశ్వరరావు



*దమ్మపేట ఏజెన్సీ, ఆగస్టు 23, ప్రభాతవార్త:*
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన అభ్యర్థుల జాబితాలో తెలంగాణ రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్‌ను, భద్రాచలం అభ్యర్థి తెల్లం వెంకట్రావులకు సీట్లు కేటాయించడంతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రైతు బంధు సమితి అధ్యక్షులు, తెలంగాణ ఆయిల్ ఫామ్ అడ్వైజరీ బోర్డు మెంబర్ రావు జోగేశ్వరరావు బుధవారం వారిని మర్యాధ పూర్వకంగాక కలిసి శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో ములకల పల్లి సొసైటీ అధ్యక్షులు నడిపల్లి నవీన్, కేవీ సత్యనారాయణ ఉన్నారు.

## అశ్వారావుపేట కాంగ్రెస్ అభ్యర్థిగా జారె దరఖాస్తు



*దమ్మపేట ఏజెన్సీ, ఆగస్టు 23, ప్రభాతవార్త:*
అశ్వారావుపేట నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగ్గా కాంగ్రెస్ నాయకులు జారె ఆదినారాయణ అశ్వారావుపేట నియోజకవర్గ అభ్యర్థిగా బుధవారం హైదరాబాదు క్యాంపు కార్యాలయంలో దరఖాస్తు చేశారు. ఆయన వెంట జూపల్లి రమేష్ ప్రమోద్,కక్కిరాల రమేష్, ఉపేంద్ర బాబు, శ్రీరాముల ప్రసాద్, మల్లేశ్వరరావు, చిన్నశెట్టి యుగంధర్, పర్వతనేని ప్రసాద్ తదితరులున్నారు.

## రేణుకా చౌదరిని కలిసిన తాటి



*దమ్మపేట ఏజెన్సీ, ఆగస్టు 23, ప్రభాతవార్త:*
కేంద్ర మాజీ మంత్రి రేణుకా చౌదరిని అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తాటి వెంకటేశ్వర్లు బుధవారం మర్యాధపూర్వకంగా కలిశారు. కాంగ్రెస్ నేత ఎడవల్లి కృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రజా చైతన్య యాత్ర సభకు ముఖ్య అతిధిగా విచ్చేసిన మాజీ కేంద్ర మంత్రిని మర్యాధ పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేశారు. అనంతరం రేణుకా చౌదరి తాటి వెంకటేశ్వర్లుతో మాట్లాడారు. కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని అందరూ కలిసి కట్టుగా పనిచేసి కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పది కి పది స్థానాలు గెలిచేలా కృషి చేయాలని తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులున్నారు.

# డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే తెలంగాణ అభివృద్ధి





**కారేపల్లి, ఆగస్టు 23, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి జరగాలంటే బీజేపీ డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే సాధ్యపడుతుందని గోవా రాష్ట్రానికి చెందిన సాలేగామ్ నియోజకవర్గ శాసన సభ్యులు కేదార్ నాయక్ అన్నారు. మండల కేంద్రమైన కారేపల్లిలో బుధవారం పోలీస్ స్టేషన్ సమీపం వద్ద పార్టీ కార్యాలయం ప్రారంభంతో పాటు బీజేపీ పార్టీ జెండావిష్కరణ ఎమ్మెల్యే బీజేపీ నాయకులు పాల్గొన్నారు. పెద్దమ్మతల్లి దేవాలయానికి ఎమ్మెల్యే వచ్చిన సందర్భంగా పూజారి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆలయంలో ప్రత్యేక పూజల్లో నేతలు పాల్గొన్నారు. అనంతరం బీజేపీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.... ప్రజల సంక్షేమమే బీజేపీ ప్రధాన లక్ష్యమని ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి వాగ్దానం అమలు చేయటమే ఎజెండాగా పని చేస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు రాష్ట్రాలలో యధావిధిగా కొనసాగాలంటే కేంద్రం రాష్ట్రాల్లో ఒకే పార్టీ అధికారంలోకి వచ్చినప్పుడు మాత్రమే అవకాశం ఉంటుందని, ఇది బీజేపి డబుల్ ఇంజన్ సర్కార్ లక్ష్యమన్నారు. గోవా రాష్ట్రంలో వివాహిత స్త్రీకి చేదోడుగా ప్రభుత్వం ప్రతి నెల రూ. 1500లను అందజేస్తుందన్నారు. స్థానిక ప్రజల ఇండ్ల నిర్మాణాలకు రూ. రెండున్నర లక్షలు అందజేయడంతో పాటు ఇంటి మరమ్మత్తులకు రూ. 1,50,000లు సమకూరుస్తుందన్నారు. నిరుద్యోగ యువకులకు ఉన్నత చదువులు చదివేందుకు ప్రభుత్వం రూ. 20లక్షలు ఆర్థిక సహాయం అందజేస్తుందన్నారు. బీజేపీ పార్టీ పేదవారికి అండగా నిలుస్తుందని తెలిపారు. ప్రధాని నరేంద్రమోడీ నాయకత్వంలో దేశ ప్రగతి నేడు స్థానానికి తెగబాకిందన్నారు. బీజేపీ కార్యకర్తలు ఉన్నత స్థానానికి ఎగబాకిందన్నారు. బీజేపీ కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి తెలంగాణలో అధికారంలోకి వచ్చే దిశలో పనిచేయాలన్నారు. సామాన్యా కార్యకర్త నుండి ఎమ్మెల్యే స్థాయి వరకు వచ్చానని సర్పంచ్‌గా 15సంవత్సరాలు పనిచేసే పార్టీ తనపై ఉంచిన బాధ్యతను నెరవేరుస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యఓఉలు దనసరి శ్రీను, ముఖ్య అతిథి జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా శ్యామ్‌రాథోడ్, వైరా నియోజకవర్గ ఇన్‌చార్జీ నెల్లూరి కోటేశ్వరరావు, జిల్లా అధికార ప్రతినిధి కల్తి రాంప్రసాద్, రాష్ట్ర ఐటీ సెల్ బాద్యులు బీపీ నాయక్, గిరిజన మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మోహన్‌నాయక్, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు దొడ్డ అరుణ, సింగరేణి మండల ఇన్‌చార్జీ కోవ్వూరి నాగేశ్వరరావు, మండల కార్యదర్శి మల్లేష్, టౌన్ ప్రెసిడెంట్ ప్రభాకర్, గిరిజన మోర్చా మండల అద్యక్షుడు జిత్తా నాయక్, జిల్లా నాయకులు తురక నారాయణ, జిల్ల కార్యవర్గ సభ్యురాలుభూక్యా సుజాత, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి నరకళ్ళ వెంకటేశ్వరరావు, నాయకులు వినోద్, చిరునోముల రామారావు, గడ్డం దిలీప్, సూర్ణపాక జ్యోతి, తురక కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# కేజీబీవీ ఉపాధ్యాయులు క్రమబద్ధీకరించాలి:టీపీటీఎఫ్



**కారేపల్లి, ఆగస్టు 23, ప్రభాతవార్త :** కస్తూర్బా విద్యాలయంలో పని చేస్తున్న ఉపాధ్యాయులు, సిబ్బంది గురుకులాలకు తీసుకుపోకుండా అత్యున్నత ఫలితాలు అందిస్తున్న ప్రభుత్వ ప్రోత్సహం కరువైందని టీపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్ విజయ్, శ్యామ్‌సుందర్ ఆవేదన వ్యక్తం చేశారు. కేజీబీవి సమస్యలపై పోస్టుకార్డు ఉద్యమంలో భాగంగా బుధవారం కామేపల్లి కస్తూర్బాగాంధీ విద్యాలయంలో ఉపాధ్యాయులు సిబ్బందిచే సీఎంకు పోస్టు కార్డు పంపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని సుప్రీంకోర్టు తీర్పును అమలు అమలు చేయటం లేదన్నారు. ప్రతి సంత్సరం రెన్యూవల్ విషయంలో వేధింపులకు గురౌతున్నారన్నారు. కేజీబీవీలు కళాశాలలుగా అప్ గ్రేడ్ అయి సమస్యలు పెరిగాయి. తప్ప వేతనాలు పెరగలేదన్నారు. ఎస్‌వోలకు మోడల్ స్కూల్ హాస్టల్ నిర్వహణ బాధ్యతలు అప్పగించి మరింత భారం మోపారన్నారు. ప్రభుత్వం కేజీబీవీ ఉపాద్యాయులు, సిబ్బందిని రెగ్యులర్ చేయాలని, హెల్త్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేజీబీవీ సమస్యలపై దశల వారి ఆందోళన చేస్తున్నట్లు తెలిపారు. సీఎంకు పోస్టు కార్డు ఉద్యమం సెప్టెంబర్ 24న జిల్లా కేంద్రాలలో ఆందోళన, నవంబర్ 4న ఎస్‌పీడీ కార్యాలయ ముట్టడిని చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టీపీటీఎఫ్ జిల్లా సాంస్కృతి కార్యదర్శి సుందర్, రాష్ట్ర కౌన్సిలర్ వై పద్మ, జిల్లా కౌన్సిలర్ సుధాకర్, నాగభూషణం, పాల్గొన్నారు.

# దేశంలో రాజ్యాంగం వ్యవస్థల ధ్వంసం



**కారేపల్లి, ఆగస్టు 23, ప్రభాతవార్త :** బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగ వ్యవస్థలను ధ్వంసం చేస్తూ పాలన సాగిస్తున్నారని సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దుగ్గి కృష్ణ విమర్శించారు. కారేపల్లి మండలం పాటిమీదిగుంపులో మాజీ సర్పంచ్ కరపటి రాములు 9వ వర్ధంతి బుధవారం జరిగింది. ఈ సందర్భంగా దారావత్ సైదులు అధ్యక్షతన జరిగని వర్ధంతి సభలో దుగ్గి కృష్ణ మాట్లాడుతూ.... కేంద్రంలో ఎంత పాలన కొనసాగిస్తూ తమ పార్టీకి మేలు చేకూర్చే క్రమంలో ప్రతిపక్షాలను అణగదొక్కటానికి సీపీఐ ఈడి ఎలక్షన్ కమీషన్ వంటి రాజ్యాంగ సంస్థ ఉసికొల్పుతుందన్నారు. మణిపూర్‌లో గిరిజనులపై వివక్షపూరిత మరణహోమం సాగిస్తున్నా మోడీ నోరు మెదపటం లేదన్నారు. బీజేపీదీ మతోన్మాద రాజ్యకాంక్ష అని అది ఎంతో ప్రమాదమన్నారు. దేశంలో కార్పొరేట్ శక్తుల పాలన నడుస్తుందని వారి కనుసన్నల్లో మోడి పాలన సాగిస్తున్నారన్నారు. వామపక్షాల పోరాటాల ఫలితంగా సాధించిన అటవీ హక్కుల చట్టంలో మనసంరక్షణ చట్టం 2022పేరుతో మార్పులు తీసుకురావటం ద్వారా అడవుల్లో గిరిజనుల ఉనికి లేకుండా చేయాలని కుట్ర చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో పోడు హక్కు కల్పన పూర్తి కాలేదని అర్హులు చాల మందికి హక్కులు లేవని ఉన్న వారికి తక్కువ విస్తీరణకు హక్కులు కల్పించారన్నారు. అన్ని వర్గాల ప్రజలపై నిర్బాందాలు పెరుగుతుందన్నాయని పాలన మార్పు లేకుంటే ఫలితం అనుభవించాల్సి ఉంటుందని హెచ్చరించారు. చీమలపాడు ప్రాంతంలో పేదల సమస్యలపై అమరజీవి మాజీ సర్పంచ్ కరపటి రాములు ముందుండి పోరాడారని వారి కుటుంబం అదే మార్గంలో నడవటం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి కె నరేంద్ర, నాయకులు వజ్జా రామారావు, సూరపాక ధనమ్మ, మదెడ్ల నాగయ్య, కరపటి రాంబాయి, మన్నెం బ్రహ్మయ్య, కరపటి వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీటీసీ బుజ్జిరావు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి అన్నంపట్ల నాయకులు

**బీబీనగర్, ఆగస్టు 23 ప్రభాతవార్త** బీబీనగర్ మండలం అన్నంపట్ల గ్రామానికి చెందిన పలువురు బిఆర్ఎస్ నాయకులు ఆ పార్టీకి రాజీమానా చేసి కాంగ్రెస్ పార్టీ నియోజవకర్గ ఇంచార్జీ పంజాల రామాంజనేయులుగౌడ్ సమక్షంలో పర్వతం జెయేందర్ యాదవ్, రమేష్, లింగం, మర్రి నవీన్, నిరాండి జంగయ్య, కసగోని బాలకృష్ణగౌడ్, అరుణ్, సురేష్, రాజు, దిలీప్, శివ, యాదగిరి, రవి తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి కాంగ్రెస్ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు సుర్కంటి సత్తిరెడ్డి, సీనియర్ నాయకులు పొటోళ్ల శ్యామ్‌గౌడ్, ఎంపిటిసి కొలను సత్యమణి శ్రీనివాస్‌రెడ్డి, సింగిల్‌విండో వైస్ చైర్మన్ గడ్డం బాలక్రిష్ణగౌడ్, కందాడి కొండల్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి, బొక్క భూపాల్‌రెడ్డి, పల్లె కృష్ణారెడ్డి తదితరులున్నారు.




## మంత్రి అజయ్‌కుమార్‌ను కలిసిన బిఆర్ఎస్ నాయకులు



**వైరా,ఆగస్ట్23,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖామంత్రి అజయ్‌కుమార్‌ను బుధవారం ఖమ్మంలో వైరా నియోజకవర్గంలోని బిఆర్ఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛ అందించారు. ఈ కార్యక్రమంలో ఏన్కూరు జెడ్పిటిసి బాదావత్ బుజ్జి, కారేపల్లి జెడ్పిటిసి జగన్, వైరా సొసైటీ డైరెక్టర్ దొంతెబోయిన వెంకటేశ్వర్లు, తనికెళ్ల సర్పంచ్ చల్లా మోహన్‌రావు, మాదినేని దుర్గాప్రసాద్, కొత్తా వెంకటేశ్వరరావు, బాదావత్ బాలాజి, పాముల వెంకటేశ్వర్లు, కిలారి కిరణ్‌కుమార్, జడల మల్లేష్, వజినేపల్లి చక్రవర్తి, గౌస్‌పాషా, పెరుగు ప్రసాద్, ఆదూరి ప్రేమ్‌కుమార్, నల్లబోలు వెంకటరెడినడ, దొంతబోయిన గోపి, కారుకొండ బోస్, బత్తుల వెంకటేష్, ఇలాసాగరం నరేష్, నారపోగు కిరణ్, గోరంట్ల చందు, యంద్రాతి మోహన్‌రావు, యంద్రాతి గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

## మదన్‌లాల్‌ను గెలిపించాలని పూజలు



**వైరా,ఆగస్ట్23,ప్రభాతవార్త:** వైరా నియోజకవర్గ అభ్యర్థిగా బానోతు మదన్‌లాల్ టిక్కెట్ కేటాయించినందుకు 108 కొబ్బరికాయలు కొట్టి మొక్కును చెల్లించి గోత్రనామాలతో 5వ వార్డు కౌన్సిలర్ మాదినేని సునీత, దుర్గాప్రసాద్ దంపతులు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాదినేని సునీత మాట్లాడుతూ టిక్కెట్ కేటాయించిన ముఖ్యమంత్రి కెసిఆర్‌కు జిల్లా మంత్రివర్యులు పువ్వాడ అజయ్‌కుమార్ కృతజ్ఞతలు తెలియజేశారు. జిల్లా బిఆర్ఎస్ పార్టీ నాయకులకు ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు. బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఆమె తెలిపారు. సంక్షేమ పథకాలే ప్రభుత్వాన్ని గెలిపిస్తాయని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో వరసిద్ధి వినాయక మందిరం అధ్యక్షులు పుప్పాల అనంతరామయ్య, సెక్రటరీ రంగా సత్యనారాయణ, అనుమోలు సైదులు, వై.బుచ్చిరామారావు, లగడపాటి బోస్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరు నెలలుగా ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల ఇక్కట్లు

**ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:** ప్రభుత్వ హాస్టల్లలో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు గడిచిన ఆరు మాసాలుగా వేతనాలు రాక ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. హాస్టళ్ల నిర్వహణలో కీలకపాత్ర పోషిస్తు ఉదయం నుంచి రాత్రి శ్రమిస్తున్న ఔటౌ సోర్సింగ్ ఉద్యోగుల నెలవారీ వేతనాలు చెల్లించాలి. కానీ గడిచిన ఆరు మాసాలుగా వేతనాలను చెల్లించకపోవడంతో గృహ అవసరాలకు, ఇతరత్రా ఇబ్బందులతో అప్పులపాలవుతున్నట్లు ఉద్యోగులు పేర్కొంటున్నారు. వేతనాల చెల్లింపు విషయంలో ప్రతి సారి ఇబ్బందులకు తొలగించాలని జిల్లాలో ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టల్లో పనిచేస్తున్న ఉద్యోగులు వేడుకుంటున్నారు.

## కాంగ్రెస్ టికెట్టుకు దరఖాస్తు చేసుకున్న కొండూరు



**సత్తుపల్లి, ఆగస్టు 23, ప్రభాతవార్త:**
రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచార కో కన్వీనర్, మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి అనుచరులు, సత్తుపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు కొండూరు సుధాకర్ కాంగ్రెస్ అసెంబ్లీ అభ్యర్థిత్వ టికెట్టుకు హైదరాబాదులోని గాంధీ భవన్‌లో బుధవారం అదిష్టాన వర్గానికి దరఖాస్తు చేసుకున్నారు. ఆయన వెంట డీసీసీబి చైర్మన్ మువ్వా విజయ్ బాబు, శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయ ఇంచార్జి దయాకర్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు మందపాటి రవీంధర్‌రెడ్డి, కొండూరి సుధాకర్ సతీమణి రత్న కుమారి తదితరులు ఉన్నారు.

**కాంగ్రెస్ టికెట్టుకోసం దరఖాస్తు చేసుకున్న మట్టా :**



సత్తుపల్లి నియోకవర్గ అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ తరుపున డా. మట్టా దయానంద్, డా. రాఘుమయిలు బుధవారం
హైదరాబాదులోని గాంధీ భవన్‌లో బుధవారం అదిష్టాన వర్గానికి దరఖాస్తు చేసుకున్నారు.వారి వెంట కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ నాయకులు ఫయాజుద్దీన్, బొలిశెట్టి సాంబశివరావు, దొడ్డా శ్రీనివాసరావు, తదితరులున్నారు.

## చందమామపై కాలుమోసిన విక్రమ్ ల్యాండర్ హర్షం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే సండ్ర

**సత్తుపల్లి, ఆగస్టు 23, ప్రభాతవార్త:**



చంద్రమండలంపై చంద్రయాన్ -3 ప్రయోగం బుధవారం విజయవంతం అవడంతో ఇస్రో శాస్త్రవేత్తలు, పరిశోధకులు, శాస్త్రవేత్త నిపుణులకు ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మరియు మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్‌లు శుభాకాంక్షలు తెలిపారు.
చంద్రుడిపై పరిశోధనల కోసం గత నెల 14న నింగిలోకి దూసుకెళ్లిన యంద్రయాన్ -3 వ్యోమ నౌక 41 రోజుల సుధీర్ఘ ప్రయాణం తరువాత జాబిల్లిపై బుధవారం అడుగుపెట్టింది. బుధవారం సాయంత్రం 6. 4 నిమిషాలకు ప్రజ్ఞాన్ రోవర్ తో కూడిన విక్రమ్ ల్యాండర్ మాడ్యుల్ చంద్రుని దక్షిణ ధృవాన్ని ముద్దాడింది. దీంతో అమెరికా, రష్యా, చైనా తరువాత చంద్రునిపై దిగిన నాల్గవ దేశంగా భారత్ రికార్డు సృష్టించింది. ఇప్పటి వరకు ఎవరికీ సాధ్యం కాని జాబిల్లి దక్షిణ ధృవంపై అడుగు పెట్టిన తొలి దేశంగా భారత్ సరికొత్త చరిత్ర సృష్టించిందని ఆయన అన్నారు. మునుముందు ఇస్రో శాస్త్ర వేత్తలు మరెన్నో విజయాలు సాధించాలని ఎమ్మెల్యే సండ్ర ఆకాంక్షించారు.

## వెంగన్నపేటలో గ్రామసభ



**తల్లాడ, ఆగస్టు 23, ప్రభాతవార్త**
మండల పరిధిలోని వెంగన్నపేట గ్రామంలో ప్రభుత్వ భూములను సాగు చేసుకుంటున్న లబ్దిదారులతో తహశీల్దార్ వి. రవికుమార్ బుధవారం గ్రామసభ నిర్వహించారు. గ్రామంలో 166 సర్వే నెంబర్లో 118 మంది లబ్దిదారులు సాగు చేసుకుంటుండగా రెవెన్యూ అధికారులు లబ్దిదారులను ఎంపిక చేశారు. అయితే గ్రామ సభలో నిబంధనల ప్రకారం అనర్హులు ఎవరైనా ఉంటే తొలగించడం కోసం గ్రామసభ ఏర్పాటు చేయగా, గ్రామసభలో పాల్గొన్న వారు ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ అసైన్‌మెంట్ భూముల లబ్దిదారుల ఎంపిక పారదర్శకంగా నిర్వహించటం జరుగుతుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో గిర్దావర్ శ్రీనివాసా చారి తదితరులు పాల్గొన్నారు.

## గణపతి నవరాత్రి ఉత్సవాలకు భూమి పూజ



**సత్తుపల్లి, ఆగస్టు 23, ప్రభాతవార్త:**
సత్తుపల్లి వర్తక సంఘం ప్రాంగణంలో వాసవి క్లబ్ సత్తుపల్లి గ్రేటర్, సత్తుపల్లి ఆర్యవైశ్య సంఘం సంయుక్త ఆధ్వర్యంలో 14వ వాసవి గణపతి నవరాత్రుల ఉత్సవాల భూమి పూజ బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్ గుండు ఉమా మహేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షులు వందనపు సత్యనారాయణ,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, వాసవి క్లబ్ అధ్యక్షులు పి. కృష్ణ ప్రసాద్, ఆర్యవైశ్య సంఘం అద్యక్షులు నడిపల్లి సత్యనారాయణ, మండల అధ్యక్షులు వనమా వాసు, ఆ సంఘం వాసవి మరియు ఆర్యవైశ్య సంఘం బాధ్యులు కొత్తూరు ప్రభాకర్‌రావు, గుడిమెట్ల గాంధీ, బొలిశెట్టి శివ కుమార్, కొత్తూరు రాజా, మల్లూరు అంకం రాజు, అత్తులూరి పురుషోత్తమ రావు, అడపాసత్యనారాయణ,కొత్తూరు రాజా పాల్గొన్నారు.

## పీజీ ఎంట్రన్స్‌లో మెరిసిన చౌటుప్పల్ ఆణిముత్యం

**చౌటుప్పల్, ఆగస్టు 23 ప్రభాతవార్త**
రాష్ట్ర వ్యాప్తంగా పిజీ కోర్సుల ప్రవేశానికి నిర్వహించిన సిపి గేట్-2023లో చౌటుప్పల్ మండలం తూర్పుగూడెంకు చెందిన బోరెం సిరివెన్నెల ఉత్తమ ప్రతిభ కనపర్చింది. రాష్ట్ర స్థాయిలో పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్‌లో 9వ ర్యాంకు సాధించారు. సిరి వెన్నెల తండ్రి బోరెం ధర్మేందర్‌రెడ్డి జెసిబిల వ్యాపారం చేస్తూ కుమార్తెను ఉన్నత చదువులు చదివించారు. సిరివెన్నెల ప్రాథమిక విధ్యాభ్యాసం చౌటుప్పల్ పట్టణంలో కొనసాగగా, డిగ్రీ ఎస్టీఆర్ మెమోరియల్ కళాశాలలో చదివింది. పిజీ ఎంట్రన్స్‌కు ఎలాంటి కోచింగ్ సెంటర్లకు వెళ్లకుండా ఇంటి వద్ద నుంచే స్వతహాగా సిద్దమైంది. రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన ఎంట్రన్స్ పరీక్షల్లో తమ కుమార్తె 9వ ర్యాంకు సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు




## కండక్టర్ కుమార్తెకు ఫ్రీ మెడికల్ సీట్

**పెనుబల్లి, ఆగస్టు 23, ప్రభాతవార్త**



మండల పరిధిలోని టేకులపల్లి గ్రామానికి చెందిన యర్దేసి నరసింహారావు, విజయలక్ష్మి దంపతుల కుమార్తె వేణిశ్రీ పదవ తరగతి అరుణోదయ స్కూల్లో చదివి ఇంటర్మీడియేట్ ఖమ్మం న్యూ విజన్ ప్రైవేట్ కళాశాలలో పూర్తి చేసి నీట్ 2023లో 506 మార్కులతో ఖమ్మంలో ప్రభుత్వ కళాశాలలో సీటు సాధించింది. వేణి శ్రీ తండ్రి సత్తుపల్లి ఆర్టిసి డిపోలో కండక్లర్‌గా పనిచేస్తున్నారు. తల్లి టేకులపల్లి గ్రామంలో అంగన్‌వాడీ టీచర్‌గా పనిచేస్తున్నారు.

## చంద్రయాన్ - 3 విజయవంతం పట్ల హర్షాతిరేకాలు



**పెనుబల్లి, ఆగస్టు 23, ప్రభాతవార్త**
ఎంతో ప్రతిష్ఠాత్మకంగా విజయవంతంగా నిర్వహించిన చంద్రయాన్ - 3 ప్రయోగం విజయవంతం కావటం పట్ల మండల ప్రజలు ముఖ్యంగా యువత హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బుధవారం వియం. బంజర్ రింగ్ సెంటర్లో బాణా సంచా కాల్చి, కేక్ కట్ చేసి, సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రయాన్-3 విజయవంతం అయ్యేందుకు కృషిచేసిన ఇస్రో శాస్త్రవేత్తలకు అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. ఎన్నో ఏళ్ళుగా శ్రమించి, ప్రపంచంలోనే ఎవరూ చేయలేని ప్రయోగాన్ని విజయవంతంగా నిర్వహించిన భారతీయ శాస్త్రజ్ఞుల యొక్క సేవలను, వారి యొక్క ప్రతిభను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మిట్టపల్లి నరేంద్ర, వంగా నిరంజన్‌గౌడ్, బొర్రా కోటేశ్వరరావు, చలమాల నరసింహారావు, వేముల సురేష్ జిల్లేళ్ళ శ్రీను, కిరణ్, బాజి, అనుమోలు సాంబశివరావు, మందడపు అశోక్‌కుమార్, మరకాల చంటి తదితరులు పాల్గొన్నారు.

## లైబ్రరీ కం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన



**పెనుబల్లి, ఆగస్టు 23, ప్రభాతవార్త**
మండల పరిధిలోని గౌరారం గ్రామంలో సింగరేణి నిధుల ద్వారా ఎమ్మెల్యే సండ్ర నాయకత్వంలో మంజూరు కాబడిన లైబ్రరీ కం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి జట్పిటిసి బుధవారం చెక్కిలాల మోహన్‌రావు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షుడు జొన్నలగడ్డ వెంకటేశ్వరరావు, ఎస్సీ కాలనీ పెద్దలు చిల్లిముంత వెంకటేశ్వర్లు, ప్రభాకర్‌రావు, కంచెపు కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## మోటార్ సైకిల్‌కు నిప్పంటించిన గుర్తు తెలియని వ్యక్తులు

**పెనుబల్లి, ఆగస్టు 23, ప్రభాతవార్త**
మండల పరిధిలోని వియం. బంజర్ బీసీ కాలనీకు చెందిన పాస్టర్ బేతంపూడి రాకడరాజుకు చెందిన బజాజ్ పల్సర్ బైక్‌ను మంగళవారం రాత్రి ఆయన గృహంలో గుర్తు తెలియని వ్యక్తులు నిప్పంటించారు. గమనించిన స్థానికులు రాకడ రాజు కుటుంబాన్ని నిద్ర లేపి, గుర్తు తెలియని వ్యక్తుల కోసం వెతికి బుధవారం ఉదయం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసారు. ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# చంద్రయాన్ విజయవంతం కోసం ప్రదర్శనలు

**చౌటుప్పల్, ఆగస్టు 23 ప్రభాతవార్త**
చంద్రయాన్-3 విజయాన్ని కాంక్షిస్తూ బుధవారం చౌటుప్పల్‌లోని మల్లికార్జున ఉన్నత పాఠశాలలో విద్యార్థులు వినూత్న ప్రదర్శన నిర్వహించారు. విద్యార్థులందరూ వివిధ రంగుల దుస్తులు ధరించి "ఆల్ ది బెస్ట్ ఇస్రో" పదాలు వచ్చేలా కూర్చొని ప్రదర్శన నిర్వహించారు. చంద్రయాన్-3 విజయం చేకూరాలని నినాదాలు చేశారు. ఈ ప్రదర్శన చూపరులను విశేషంగా ఆకట్టుకోవడంతో కాసేపు ఆగి చూశారు.

**ట్రినిటీ పాఠశాలలో..**
చంద్రయాన్-3 మిషన్‌లోని జూబీల్లిపై విక్రమ్



విజయవంతంగా కాలు మోపాలని భారత పరిశోధనా సంస్థలు విజయవంతం కావాలని ట్రినిటీ పాఠశాలలోని విద్యార్థులందరు గత వారం రోజులు నుంచి ప్రార్థిస్తున్నారు. ఈ మిషన్‌లోని చంద్రుడిపై రోవర్లు నడపడం అక క్కడి సహజ వాతావరణాన్ని శాస్త్రీయంగా పరిశోధించడం చంద్రుడి దక్షిణ ధృవంలో ఈ ప్రయోగాన్ని మొద్దమొదటి దేశంగా భారత్ నిలుస్తుందన్నారు. చంద్రయాన్ రాకెట్ నమూనాతో ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ ఉజ్జిని మంజు, చైర్మన్ కెవిబి.కృష్ణారావు, విద్యార్థులు తదితరులున్నారు.

## పాలేరు పాతకాలువకు సాగునీరు సరఫరా చేయాలి

*నేలకొండపల్లి, ఆగస్టు 23 ప్రభాతవార్త:*

పాలేరు పాతకాలువకు నిరంతరాయంగా సాగునీరు సరఫరా చేసి ఎండిపోతున్న పంటలను కాపాడాలని సిపిఎం పాలేరు నియోజకవర్గం ఇంచార్జ్ బండి రమేష్ డిమాండ్ చేసారు. బుధవారం నేలకొండపల్లి లోని రావెళ్ళ భవన్ నందు మండల సిపిఎం పార్టీ కమిటీ సభ్యులు, శాఖా కార్యదర్శులు, ప్రజా సంఘాల బాధ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బండి రమేష్ మాట్లాడుతూ రైతాంగ సమస్యల పట్ల బిఆర్ఎస్ ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆయన ఆరోపించారు. పాలేరు ఆయకట్టు పరిధిలో కూసుమంచి, నేలకొండపల్లి మండలాలలో వేలాది ఎకరాలలో రైతులు చెరకు పంటతో వరి, మిర్చి ఇతర పంటలను సాగు చేస్తున్నారని ఆయన చెప్పారు. సాగునీటి నిమిత్తం నిర్మించిన పాలేరు రిజర్వాయర్ నీటిని అధికారులు త్రాగునీటి కోసం అంటూ వంద లోపు క్యూసిక్కుల నీటిని మాత్రమే విడుదల చేస్తుండటంతో ఆయకట్టు చివరి భూములకు నీరందక పోసిన వరి నారుమళ్ళు ఎండిపోతున్నాయని ఆయన చెప్పారు. అర్హులైన ప్రతి రైతుకు రూ.లక్ష రుణమాఫీ అందించాలని ఆయన అన్నారు. బిసిబందు రుణాలను నిజమైన లబ్ధిదారులకు ఇవ్వాలన్నారు. ప్రభుత్వం చేపట్టిన గృహలక్ష్మి పథకం క్రింద అర్హులైన లబ్దిదారులను పారదర్శ ంగా ఎంపిక చేయాలని ఆయన చెప్పారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కేవి రామిరెడ్డి, నాయకులు ఏటుకూరి రామారావు, కట్టెకోల వెంకన్న, పగిడికత్తుల నాగేశ్వరరావు, బెల్లం లక్ష్మి, భూక్య కృష్ణ, రాసాల కనకయ్య, సిరికొండ ఉమామహేశ్వరి, మందడపు మురళీకృష్ణ, డేగల వెంకటేశ్వరరావు, బండి రామ్మూర్తి, ఎరదేశి నర్సింహారావు, శీలం అప్పారావు, ఎడ్ల తిరుపారావు, పెద్దిరాజు నర్సయ్య, బలుసు ప్రమీల, చింతలపాటి భాస్కర్, దండా సూర్యనారాయణ, కూరపాటి శ్రీదేవి, సిరికొండ నాగేశ్వరరావు, పోతనబోయిన పెరుమాళ్ళు, కేవిచారీ తదితరులు పాల్గొన్నారు.

## పీఆర్సీ కమిటీని సత్వరమే వేసి ఐఆర్‌ను ప్రకటించాలి



*కామేపల్లి, ఆగస్టు 23, ప్రభాతవార్త :*

ఉపాధ్యాయ, ఉద్యోగులకు సంబందించిన పీఆర్సీకి వెంటనే కమిటీ వేసి ఐఆర్‌ను సత్వరమే ప్రకటించాలని పీఆర్టీయు జిల్లా అసోసియేట్ అద్యక్షుడు యనమద్ది వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. బుధవారం సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా కామేపల్లి మండలంలోని పాతలింగాల, పొన్నెకల్, గోవింద్రాల, కామేపల్లి, ముచ్చర్ల, కొమ్మినేపల్లి తదితర పాఠశాలలను సందర్శించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ....పీఆర్సీ వెంటనే కమిటీ వేయాలని, ఐఆర్‌ను ప్రకటించాలనే విధంగా పదోన్నతుల షెడ్యూల్‌ను ప్రకటించి వెంటనే అమలు పరచాలని, పండిట్ పిఈటిల పోస్టులను అప్ గ్రేడ్ చేయాలనే అంక్ష . ఈ విధంగా పాఠశాలలో పార్ట్ టైం వర్కర్లను నియమించాలని, ఉపాధ్యాయులు వివిధ రకాల పెండింగ్ బిల్లులను వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అద్యక్షకార్యదర్శులు గుడిపూడి శ్రీనివాసరావు, పి రాములు, టి వెంకన్న, కేవీ రమణ, బి కోటేశ్వరరావు, ఎం రాములు, కుసుమకుమారి, పుష్పలత, లక్ష్మీకుమారి, భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పువ్వాడను కలిసిన ఎమ్మెల్యే హరిప్రియ

*కామేపల్లి, ఆగస్టు 23, ప్రభాతవార్త :*



బీఆర్ఎస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ భవన్‌లో విడుదల చేసిన పార్టీ అభ్యర్థుల జాబితాలో బానోత్ హరిప్రియ నాయక్‌ని నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించటంతో బుదవారం రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్‌ని వారి స్వగృహం నందు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి పువ్వాడ ఎమ్మెల్యేకి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే వెంట కామేపల్లి బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ధనియాకుల హన్మంతరావు, ఇల్లందు మండల బిఆర్ఎస్ పార్టీ కో ఆప్షన్ సభ్యులు గాజి ఉన్నారు.

## ప్రజాపంథా ఆధ్వర్యంలో నిరసన

*నేలకొండపల్లి, ఆగస్టు 23 ప్రభాతవార్త:*

ఎల్బీనగర్ పిఎస్‌లో విచారణ పేరుతో గిరిజన మహిళ పై దాడి చేసిన పోలీసులు, ఎస్ఐను సస్పెండ్ చేసి క్రిమినల్ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ సిపిఐఎంఎల్ ప్రజాపంథా ఆధ్వర్యంలో ఆపార్టీ నాయకులు, కార్యకర్తలు బుధవారం నేలకొండపల్లి లోని పిఎస్సార్ సెంటర్ నందు నిరసన ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. పోలీసుల వైఖరిని నిరసిస్తూ వారు నినాధాలు చేసారు. గిరిజ మహిళ పై దాడికి పాల్పడిన పోలీసులు, ఎస్ఐ పై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేయాలని, బాధిత గిరిజన మహిళకు న్యాయం చెయ్యాలని వారు డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎంఎల్ ప్రజాపంథా పాలేరు డివిజన్ కార్యదర్శి సివై పుల్లయ్య, ఇఫ్టూ పాలేరు ఏరియా కార్యదర్శి పగిడికత్తుల రామదాసు, సిపిఐఎంఎల్ ప్రజాపంథా పార్టీ నేలకొండపల్లి, ముదిగొండ సంయుక్త మండల కమిటి కార్యదర్శి చిర్రా భిక్షం, నాయకులు దామాల రామదాసు, రాములు, గూడెల్లి లక్ష్మి, రాణి తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

*నేలకొండపల్లి, ఆగస్టు 23 ప్రభాతవార్త:*

ఈ నెల 27వ తేదీన నేలకొండపల్లి ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాల నందు బసవతారకం ఇండో అమెరికన్ హస్పిటల్ అండ్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ హైదరాబాద్ వారిచే నిర్వహించే క్యాన్సర్ వ్యాధి పై అవగాహన, క్యాన్సర్ ముందస్తు నిర్ధారణ పరీక్షల శిభిరంను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నూతక్కి గంగాధరరావు సేవా (ఎన్‌జిఎస్ కమిటి కన్వీనర్ ఏటుకూరి రామారావు పిలుపు నిచ్చారు. బుధవారం నేలకొండపల్లి లోని రావెళ్ళ భవన్ నందు స్దానిక విలేకరులతో ఏటుకూరి రామారావు మాట్లాడుతూ ముందస్తుగా క్యాన్సరు వ్యాధి నిర్ధారణ జరిగితే వ్యాధిని సులభంగా పూర్తిగా నయం చేయవచ్చునని ఆయన చెప్పారు. ఇక్కడి క్యాంపులో ఉచితంగా వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేస్తారని ఆయన చెప్పారు. ఉచిత భోజన వసతి కలదని ఆయన చెప్పారు. క్యాన్సరు వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకోదల్చిన వారు ఏఎన్ఎంలు, ఆశ వర్కర్‌లు, ఆరోగ్య కార్యకర్తలు, నేలకొండపల్లి, బోదులబండ పిహెచ్‌సిలలో కానీ, మల్లిఖార్జున మెడికల్స్, భక్తరామదాసు సర్వీస్ సొసైటీ సభ్యుల వద్ద తమ పేర్లను నమోదు చేయించుకోవాలని ఆయన చెప్పారు. ఈ అవకాశాన్ని నేలకొండపల్లి మండలం పరిసర గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## చంద్రయాన్ విజయం పట్ల బిఆర్ఎస్ నేతల సంబరాలు

*నేలకొండపల్లి, ఆగస్టు 23 ప్రభాతవార్త:*

చంద్రయాన్-3 విజయవంతం కావడం పట్ల బిఆర్ఎస్ మండల కమిటి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు బుధవారం నేలకొండపల్లి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద హర్షం వ్యక్తం చేస్తూ ఘనంగా సంభరాలు జరుపుకున్నారు. బాణాసంచా కాల్చి వేడుకలు నిర్వహించారు. ఇస్రో అధికారులకు, శాస్త్రవేత్తలకు వారు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, కార్యదర్శి యెన్నబోయిన శ్రీను, మంగాపురంతండా సర్పంచ్ భూక్య సుధాకర్, ఆచార్లగూడెం సర్పంచ్ రేగూరి శ్రావణ్‌కుమార్, పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షుడు వంగవీటి నాగేశ్వరరావు, కార్యదర్శి గొలుసు రవి, నాయకులు నంబూరి సత్యనారాయణ, గండు సతీష్, కొండా కనకప్రసాదు, పగిడికత్తుల రాంబాబు, బచ్చలకూరి శ్రీనివాసరావు, డేగల నర్సింహారావు, ఆకుల వెంకయ్య, ఎస్‌కే.అజ్మీర్, యల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## లేబర్‌కార్డు కల్గిన భవన నిర్మాణ కార్మికులకు శిక్షణ

*నేలకొండపల్లి, ఆగస్టు 23 ప్రభాతవార్త:*

లేబర్‌కార్డు కల్గి ఉండి 45 ఏళ్ళలోపు ఉన్న భవన నిర్మాణ కార్మికులకు ఈ నెల 30వ తేదీ నుంచి నేలకొండపల్లిలోని పిఎమ్మార్ ట్రస్టు భవనం నందు దాదాపు పదిహేను రోజుల పాటు శిక్షణా తరగతులను నిర్వహించనున్నట్లు నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ (నాక్) అసిస్టెంట్ డైరక్టర్ వెంకట్‌రాజు బుధవారం విలేకరులకు తెలిపారు. ఈ శిక్షణ సమయంలో నోట్‌బుక్, పెన్ను, రెండుసార్లు టీ, హెల్మెట్, టీషర్టు, బ్యాగ్, శిక్షణ పూర్తి చేసిన వారికి సర్టిఫికెట్, రూ.4,500లు ఉపకార వేతనం ఇవ్వనున్నట్లు ఆయన చెప్పారు. అర్హత కల్గిన ప్రతి ఒక్కరు లేబర్‌కార్డు, ఆధార్‌కార్డు, రేషన్‌కార్డు, బ్యాంక్ అకౌంట్, రెండు ఫోటోలు తీసుకుని నేలకొండపల్లి లోని పిఎమ్మార్ ట్రస్టు భవనంలోని ఎన్‌ఏసి ఆఫీసులో ఈనెల 28వ తేదీ లోపు సంప్రదించాలని, వివరాలకు సెల్ నెంబర్ 9849248650, 8522886166 లలో కాంటాక్టు చేయాలని ఆయన కోరారు.




## ఎన్ఐటీలో సీట్ సాధించిన అఖిల్‌గౌడ్

*ముదిగొండ, ఆగస్టు 23, ప్రభాతవార్త :*



ముదిగొండ మండల పరిధిలోని వల్లబి గ్రామానికి చెందిన వట్టికూటి సైదులు గౌడ్ సీతామణి దంపతుల కుమారుడు అఖిల్‌గౌడ్ బిలాస్పూర్‌లోని ఎన్ఐటీలో సీటు సాధించాడు. 1వ తరగతి నుంచి 5వ తరగతి వరకు అమ్మపేట రవీంద్రభారతిలో, 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు ఎస్ఆర్ఎమ్ కోదాడలో, ఇంటర్మీడియట్ ఖమ్మం న్యూవిజన్ కళాశాలలో చదువుకున్నానన్నారు. తన తండ్రి ఆర్ఎంపీ వృత్తి చేస్తూ కార్పొరేట్‌కి ధీటుగా ఉన్న స్కూల్స్‌లో చదించారని, ఏలాగైనా పట్టుదలతో ఎన్ఐటీలో సీటు సాధించడమే లక్ష్యంగా కష్టపడి చదివి సీటు సాధించానని అఖిల్‌గౌడ్ తెలిపారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు లబ్దిదారులకు అందజేత

*కామేపల్లి, ఆగస్టు 23, ప్రభాతవార్త :*



ముచ్చర్ల గ్రామ పంచాయితీలో సర్పంచ్ జాయిలూసీ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును లబ్దిదారులకు బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ సెంటర్‌లో నిర్మిస్తున్న టాయిలెట్ నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఈసీ, టీఏలు పాల్గొన్నారు.

## 25న మహార్రాష డిప్యూటీ స్పీకర్ రాక

*కామేపల్లి, ఆగస్టు 23, ప్రభాతవార్త :*

శుక్రవారం ఉదయం 11గంటలకు సమిర్ కూనవర్ మహారాష్ట్ర డిప్యూటీ స్పీకర్ కామేపల్లి విచ్చేయుచున్నారు. ఈ సందర్భంగా బూత్ కమిటీ సభ్యులు, మండల కమిటీ సభ్యులు, మండల మోర్చా కమిటీ సభ్యులు, జిల్లా కమిటీ సభ్యులు, రాష్ట్ర కమిటీ సభ్యులు, పార్టీ అభిమానులు అదిక సంఖ్యలో హాజరై కార్యక్రమంను విజయవంతం చేయాలని, మధ్యాహ్నం భోజనం ఏర్పాటు కలదని కామేపల్లి బీజేపీ మండల అధ్యక్షులు జర్పుల రామారావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## ఎమ్మెల్యే యోజన కార్యక్రమం

*కామేపల్లి, ఆగస్టు 23, ప్రభాతవార్త :*

కామేపల్లి మండల కేంద్రంలో సీతారామ ప్రాజెక్టు కింద భూమి కోల్పోయిన రైతులు ఈ నెల 25న జరిగే జాతీయ పార్టీ ఆదేశానుసారం ఎమ్మెల్యే యోజన కార్యక్రమంలో ముఖ్య అతిధిగా మహారాష్ట్ర డిప్యూటీ స్పీకర్ సమిర్ కనవర్ కామేపల్లి కి విచ్చేయుచున్నారు. ఈ సందర్భంగా వారు రైతులు చెప్పే బాధలను తెలంగాణ ప్రభుత్వ భూమి లాక్కొని రైతు బంధు లేక నష్ట పరిహారం లేక ఇబ్బంది పడుతున్న రైతులను మోసం చేసిన విధానాన్ని విని నేరుగా మోడీకి తెలియజేస్తారన్నారు. అనంతరం రైతులు అధిక సంఖ్యలో పాల్గొని మీ బాధలను వివరించాలని కామేపల్ల మండల అధ్యక్షులు బీజేపీ జర్పుల రామారావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## చంద్రాయన్ -3 వీక్షించటం వలన విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచన విధానం పెరుగుతుంది.

*కామేపల్లి, ఆగస్టు 23, ప్రభాతవార్త :*

భారత ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న చంద్రయాన్-3 ప్రయోగాన్ని పిల్లలు లైవ్ వీక్షించడం వల్ల వారిలో శాస్త్రీయ దృక్పదం, శాస్త్రీయ ఆలోచనా విధానము పెరుగుతుందని రాష్ట్ర రిసోర్స్ గ్రూప్ సభ్యులు పెసర ప్రభాకర్‌రెడ్డి బుధవారం తెలిపారు. మిగతా దేశాలతో పోలిస్తే తక్కువ ఖర్చుతో ఈ ఘనతను ఇస్రో సాధించింది. పీనిని గమనించే పిల్లలకు తక్కువ ఖర్చుతో చేసే వినూత్నమైన ఐడియాలు రావడానికి ప్రోత్సాహం లభిస్తుంది. మరిన్ని తద్వారా వారు భవిష్యత్తులో సైంటిస్ట్ కేరీర్ వైపు మొగ్గడానికి వినూత్నమైన ఆవిష్కరణలు చేయడానికి అవకాశం ఉందని తెలిపారు.

# రాజీమార్గంలో కేసులను పరిష్కరించడం కోసమే జాతీయ లోక్ అదాలత్

**- జిల్లా జడ్జి పాటిల్ వసంత్**



కొత్తగూడెం లీగల్, ఆగస్టు 23 - ప్రభాతవార్త: జిల్లా కోర్టులో వచ్చేనెల 9వ తేదీన జరిగే జాతీయ అదాలత్‌లో ఎక్కువ కేసుల పరిష్కారం కోసం కృషి చేయాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ అన్నారు. బుధవారం జిల్లా కోర్టు కాన్ఫరెన్స్ హాల్‌లో జరిగిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇన్సూరెన్స్ కంపెనీ ప్రతినిధులు తమ కేసులను వీలైనంత త్వరగా పరిష్కరించుకోవాలని తెలిపారు. మోటార్ వాహన ప్రమాద బాధితుల కేసులో కక్షిదారులకు న్యాయం జరగాలని సూచించారు. లోక్ అదాలత్‌లో రాజీ పడటం వల్ల కక్షిదారులకు సమయం, డబ్బు వృదా కాజాలదని తెలిపారు. ఇన్సూరెన్స్ కంపెనీ వారిగా పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కరించుకోవాలని న్యాయమూర్తి సూచించారు. జడ్జిలు నీరజ, సుచరిత, బార్ వైస్ ప్రెసిడెంట్ రమేష్ పాల్గొన్నారు.



## రాష్ట్రంలో కుటుంబపాలనను అంతమొందించేందుకు బీజేపీతో కలిసి రండి

**-ఒడిస్సా రాష్ట్ర శాసనసభ్యులు ముఖేష్ మహాలింగ**

సారపాక, ప్రభాతవార్త : భారతీయ జనతా పార్టీ బూర్గంపహాడ్ మండల కార్యవర్గ సమావేశం సారపాక నందు పార్టీ కార్యాలయం నందు మండల అధ్యక్షులు బీరకాయ సాయిశ్రీను అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఒడిస్సా రాష్ట్ర శాసనసభ్యులు ముఖేష్ మహాలింగగ హాజరై మాట్లాడుతూ .. ఎన్నికలు త్వరలో ఉన్నందున పార్టీని క్రింది స్థాయి నుండి బలోపేతం చేయుటకు కొరకు మండల పూర్తి కార్యవర్గం నియామకంతో పాటు శక్తి కేంద్ర ఇంచార్జ్ కో.ఇంచార్జ్ నియామకం అలాగే మొత్తం పోలింగ్ బూత్ కమిటీలు నియామకం పేజీ ఇంచార్జ్ నియామకం పూర్తి చేసి అందరిని యాక్టివ్ చేయాల్సిందిఆ నాయకులకు పిలుపునిచ్చారు. అదేవిధంగా కుటుంబ పాలనను అంతమొందించేందుకు బిజేపీతో కలిసి రావాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రియతమ ప్రధాని నరేంద్రమోడీ ప్రతి వ్యఇకత్కఇ ఐదు కేజీలు చొప్పున ఐదుగురికి ప్రతి నెల బియ్యం ప్రతి ఇంటికి 25 కేజీలు చొప్పున సుమారు రూ.875 ఇస్తున్నారని దీనిని ఒక సారి పరిశీలిస్తే సంవత్సరానికి సుమారు రూ.10వేలు, ఐదు సంవత్సరాలకు రూ.50వేలు ఉచితంది అందిస్తున్నారని, అలాగే మనకు కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో మూడు డోసుల వ్యాక్సిన్‌ను ఉచితంగా అందించారని తెలియజేశారు. ఇటువంటి మరెన్నో అంశాలను తెలియపరుస్తూ అన్నింటిని పార్టీ శ్రేణులు ప్రతి ఓటరుకు చేర్చాల్సిందిగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్ర మంలో మహబూబాబాద్ పార్లమెంట్ కన్వీనర్ ముస్కు శ్రీనివాసరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి సీతారాం నాయక్, అసెంబ్లీ కన్వీనర్ పున్నాం భిక్షపతి, యోవ మోర్చా రాష్ట్ర కార్యదర్శి మొరంపల్లి బంజర సర్పంచ్ దివ్యశ్రీ, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీనివాసరెడ్డి, మాజీ అసెంబ్లీ కన్వీనర్ బాలునాయక్, రాష్ట్ర నాయకులు కన్యాదారి ప్రసాద్, జిల్లా కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు భూక్యా వెంకటేశ్వర్లు, బీఎంఎస్ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వరరావు, రవీందర్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి కారం సాయికిరణ్, కోడెబోయిన రవిపటేల్, పార్టీ జిల్లా, మండల నాయకులు పాల్గొన్నారు.

## యంత్రాల పని 18 గంటలకు పెంచాలి





**-పంపుల పంపింగ్ కెపాసిటీ పెంచుకోవాలి**

**-కోల్ ప్రోడక్షన్ ఆటంకం లేకుండా చర్యలు తీసుకోవాలి**

**-మణుగూరు ఏరియాలో పర్యటించిన సింగరేణి సంస్థ డైరెక్టర్(ఈఅండ్ఎం) డి.సత్యనారాయణరావు**

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 23 : యంత్రాల పని గంటలు 14 గంటల నుండి 18 గంటల వరకు పెంచాలని నిర్ణీత సమయంలో షెడ్యూల్ ప్రకారం భారీ యంత్రాల మరమ్మత్తులు చేయాలని సింగరేణి సంస్థ డైరెక్టర్(ఈఅండ్ఎం) డి.సత్యనా రాయణరావు అన్నారు. ఆయన బుధవారం మణుగూరు ఏరియాలో పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా తొలుత పీకే ఓసీ-2, పీకే ఓసీ-4 గనులు సందర్శించి వ్యూ పాయి ంట్ ద్వారా బొగ్గు ఉత్పత్తి, ఓబీ వెలికితీత పనుల ప్రక్రియ పరిశీలించారు. అనంతరం పీకే ఓసీ ప్రాజెక్టు కార్యాలయంలో ఆయా గనుల, విభాగాల అధికారులతో సమావేశం నిర్వహించారు. పీకే ఓసీలో పంపుల పం పింగ్ కెపాసిటి పెంచుకోవా లన్నారు. ఎక్కువ పంపులు పెట్టి నీటిని బయటకు పంపించేలా ఏర్పాటు చేసుకుని ఉత్పత్తికి ఆటంకం లేకుండా చూడాలన్నారు. ఏరియాలో సోలార్ ప్లాంట్ పని చేస్తున్న తీరును అడిగి తెలుసు కుని ఎలాంటి ఆటంకం లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏరియా జీఎం దుర్గం రామచందర్, ఎస్వోటూ డైరెక్టర్ (ఈఅండ్ఎం) కేవీ రావు, ఏరియా అధికారులు నర్సి రెడ్డి, లక్ష్మీపతిగౌడ్, శ్రీనివాసచారి, రాంబాబు, వీరభద్రుడు, రవీందర్, డి.శ్రీనివాస్, సీహెచ్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## చంద్రయాన్-3 విజయవంతం పట్ల హర్షం

**-చందమామపై కాలుమోపిన విక్రమ్ ల్యాండర్**

**-ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా**



మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 23 : చందమామపై విక్రమ్ ల్యాండర్ కాలుమోపిందని చంద్రయాన్-3 ప్రయోగం విజయవంతం కావడం ఎంతో సంతోషంగా ఉందని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన బుధవారం మణుగూరులో విలేకరులతో మాట్లాడారు. ప్రత్యేకంగా చంద్రయాన్-3 ప్రయోగం విజయవంతం చేయడంలో కీలక పాత్ర పోషించిన శాస్త్రవేత్తలు, పరిశోధకులు, సాంకేతిక నిపుణులకు శుభాకాంక్షలు తెలిపారు. అత్యంత చారిత్రాత్మక ఘట్టం ఆవిష్కృతం అయ్యిందని, చందమామపై భారత్ చెరగని ముద్ర వేసిందన్నారు. భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) సరికొత్త చరిత్ర లిఖించిందని ప్రపంచ దేశాలు ఆసక్తిగా గమనిస్తుండగా కోట్లాది భారతీయుల ప్రార్థనలు ఫలించగా చంద్రుడి దక్షిణ ధృవంపై చంద్రయాన్-3 మిషన్ విక్రమ్ ల్యాండర్ విజయవంతంగా సాఫ్ట్‌గా ల్యాండ్ అవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఇంతటి మహత్తర కార్యాన్ని దిగ్విజయంగా పూర్తి చేసిన శాస్త్రవేత్తలకు శుభాకాంక్షలు తెలిపారు. మున్ముందు ఇంకా ఎన్నో విజయాలు సాధించాలని కోరుకుంటున్నట్లు ఆయన తెలిపారు.



## వైభవోపేతంగా రామయ్య కళ్యాణం

భద్రాచలం కల్చరల్ ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతా రామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం వైభవోపేతంగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.

## అసాంఘిక కార్యకలాపాలకు సహకరిస్తే చర్యలు తప్పవు

**-గుర్తింపు కార్డు ఉంటేనే వసతి కల్పించండి**

**-ఎటువంటి అనుమానం కలిగిన పోలీసులకు సమాచారం అందించాలి : ఏఎస్పీ పరితోష్ పంకజ్**

భద్రాచలం ప్రభాతవార్త:



భద్రాచలంలోని వివిధ లాడ్జిల యజమానులు, నిర్వాహకులతో భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్ ఐపీఎస్ ఏఎస్పీ కార్యాలయంలో ప్రత్యేక సమావేశాన్ని బుధవారం ఏర్పాటు చేశారు. ఇటీవల భద్రాచలంలోని ఒక ప్రైవేటు లాడ్జిలో భారీ స్థాయిలు జూదం నిర్వహిస్తున్నారని సమాచారంతో తనిఖీలు నిర్వహించి 8 మందిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసిన సంఘటన తెలిసిందే. అదే తరహాలో అనేక లాడ్జీల నందు అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తున్నారని, ఎటువంటి అనుమతులు లేకుండా నివాసాల మధ్యలో లాడ్జిలు నిర్వహిస్తున్నారనే పలు ఆరోపణల వినిపిస్తున్న కారణంగా భద్రాచలంలోని లాడ్జి యజమానులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్పీ లాడ్జి యజమానులకు, నిర్వహకులకు పలు సూచనలు చేశారు. లాడ్జిలలో ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా చూడాలని, లాడ్జిలో జరిగే అనుమానాస్పద విషయాలు ఏమైనా గ్రహిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని పేర్కొన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు సహకరిస్తున్నారని పోలీసు దృష్టికి వస్తే లాడ్జి యజమానులపై కూడా చట్టరీత్యా చర్యలు తీసుకోబడుతుందని హెచ్చరించారు. లాడ్జికి వచ్చే కస్టమర్స్ యొక్క పూర్తి వివరాలను బుక్‌లో నమోదు చేసుకోవాలని సూచించారు. చట్టం అతిక్రమించి ధనార్జనే ధ్యేయంగా భావించి ఎటువంటి నిబంధనలు పాటించకుండా నిర్వహిస్తున్న లాడ్జిలపై చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని మూడు రాష్ట్రాల సరిహద్దు ప్రాంతాల నుండి అనేకమంది భద్రాచలం విచ్చేస్తుంటారని, అట్టి వారిలో అనుమానాస్పదంగా ఎవరూ కనిపించినా వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చి సహాయ సహకారాలు అందించాలని అన్నారు. ఈ సమావేశంలో భద్రాచలం సీఐ నాగరాజురెడ్డి, ఎస్ఐ మధు ప్రసాద్, భద్రాచలం లాడ్జిల యజమానులు పాల్గొన్నారు.